# పంతకాని రాజు కు వరల్డ్ పిక్టోరియల్ ఫోటోగ్రఫీ డే అవార్డు



ఫోటోగ్రఫీ డే డిసెంబర్ 1సందర్భంగా ఉభయ రాష్ట్రాలకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్ ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా'' సహకారంతో నిర్వహించిన ఫోటో కాంటెస్ట్ లో ఈ అవార్డు లభించింది. శనివారం గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆవరణలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రో''రామ మోహన రావు,ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంచార్జీ వైస్ ఛాన్సలర్ గంగాధర రావు,డిపార్ట్మెంట్ ఆఫ్ జర్నలిజం మాస్ కమ్యూనికేషన్ బాధ్యులు డామధు బాబు,కార్యక్రమ సమన్వయ కర్త తమ్మ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగామెరిట్ సర్టిఫికెట్,మెడల్ ను అందుకోవడం జరిగింది.ప్రకృతి,సహజమైన జీవన చిత్రాలు రేపటికి ఒక రూపంగా,కళాత్మకంగా భద్రపరిచే పిక్టోరియల్ ఫోటోగ్రఫీ లో ఈ అవార్డు రావడం మాకు చాలా సంతోషంగా ఉందని పంతకాని రాజు అన్నారు..

# కార్తీక పౌర్ణమి పూజలు



ఈ రోజు అనగా 30/11/2024 శనివారం రోజున గూడెం గ్రామం, దండేపల్లి మండలం, మంచిర్యాల డిస్ట్రిక్ట్ లో గల శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయం లో ఆఖరి కార్తీక మాసం అయినందున ఈ రోజు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలూ మరియు పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ రోజు కార్తీక మాసం ఆఖరి రోజు అవడంతో భక్తులు బారులు తీరి,సత్యదేవుని ఆశీషులు అందుకున్నారు

# ఫుడ్ పాయిజన్ తో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం..

- ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, వసతి గృహాల పైన సర్కారు దృష్టి పెట్టాలి..
- ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు గౌరి రాజు కుమార్



రాయపర్తి నవంబర్ 30 (వుదయం ప్రతినిధి):ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో మేరకు రాయపర్తి, కొత్తూరు, పెర్కవేడు, ల్యాబర్తి ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు గౌరీ రాజకుమార్ సందర్శించి తరగతులను బహిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు గౌరి రాజు కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో, గురుకులలో ఫుడ్ పాయిజన్ కేసులు పెరుగుతున్నాయి.

ఇటీవల కాలంలో వరుస ఘటనలు జరుగుతున్న అధికారులు మొద్దు నిద్రపోతున్నారా అని మండిపడ్డారు. విద్యార్థులకు పోషకాహారం అందించడంలో రాజీపడే ప్రసక్తి లేదని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికైనా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, చికిత్స పొందుతున్న విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ రాయపర్తి మండలం కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోఎస్ఎఫ్ఐ నాయకులు రేవంత్, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ సర్కార్‌లో గురుకులాలపై నమ్మకం సన్నగిల్లుతోంది

-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 30(వుదయం ప్రతినిధి): రేవంత్ సర్కార్‌లో గురుకులాలపై నమ్మకం సన్నగిల్లుతోందని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పరిపాలనను గాలికి వదిలేసిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. శనివారం ముత్తారం మండలంలోని కస్తూర్బా పాఠశాలను ఆయన సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పాఠశాల సందర్శించడం జరిగిందని అన్నారు కస్తూర్బా పాఠశాలలో కొన్ని సమస్యలు పరిష్కారం అయినా మరికొన్ని సమస్యలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఒక విద్యార్థి ఆస్వస్థతకు గురై ఉందని, ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నామన్నారు. రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం పరిపాలనను మరిచి ప్రతిపక్షాలపై దాడులకు ప్రాముఖ్యత ఇస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్తారో ఏడాదైన ఒక విధానం చెప్పడం లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో గురుకులాలు, మోడల్ స్కూల్‌లలో విద్యార్థులను చేర్పించుకు రికమండేషన్‌లు ఉండేవని, కానీ ఈనాడు రేవంత్ సర్కార్‌లో గురుకులాలు, మోడల్ స్కూల్‌లపై నమ్మకం సన్నగిల్లుతోందని, గురుకుల పాఠశాలల నుంచి విద్యార్థులకు వెళ్లిపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గురుకుల పాఠశాలలు,మోడల్ స్కూల్‌ల్లో అన్ని వసతులు కల్పించి బలోపేతం చేసే దిశగా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని, ప్రస్తుతం మోడల్ స్కూల్స్‌లో వంట గదులు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. అట్టడుగు వర్గాలకు చెందిన పేదింటి విద్యార్థులు చదువుకునే గురుకులాలు, మోడల్ స్కూల్‌ల బలోపేతం చేయాలని, మంచి వాతావరణం, నాణ్యమైన బోజనం అందించేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# రాజ్యాంగ హక్కులను హక్కుగా పొందాలి..

- జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ



వర్ధన్నపేట నవంబర్ 30( వుదయం ప్రతినిధి ):మండలం బండవతపురం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం బండవుతపురం గ్రామ కార్యదర్శి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిధులుగా హాజరైన తాహసిల్దార్ విజయ్ కుమార్, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటర్ కమిటీ సభ్యులు బిర్రు మహేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ ప్రజల బాగోవుల కొరకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాసి రిజర్వేషన్లు పొందుపరచారు. గ్రామములో ఉండబడిన దళిత గిరిజనులు విద్యా వైద్య తో పాటు అంటరానితనం తదితర అంశాల పైన సంక్షేమ పథకాల విషయంలో ముందు వరసలో నిలబడి వాటిని సద్వినియోగపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ , సోషల్ వెల్ఫేర్ ఎస్ డబ్ల్యూ , అంబేద్కర్ సంఘం వివేకానంద మాదిగ జనగామ చంద్రమౌళి మాదిగ కారోబార్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో గడ్డం వివేక్ జన్మదిన వేడుకలు...



కోరుట్ల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు సీనియర్ జర్నలిస్ట్ బలిజ రాజారెడ్డి ఆధ్వర్యంలో శనివారం చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలను నిర్వహించారు కేక్ ను కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ గడ్డం వివేక్ దళితుల అభ్యున్నతి కోసం ఎన్నో కార్యక్రమాలను చేశారని మాలల ఐక్యత కోసం హక్కుల కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని కొనియాడారు.

ఆయన చేసిన సేవలను మరువలేమన్నారు నేడు హైదరాబాదులో జరగనున్న హలోమాల.. చలో హైదరాబాద్... మాలల సింహగర్జన కార్యక్రమానికి మాలలు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు ఈ వేడుకల్లో రాష్ట్ర నాయకులు ఉయ్యాల నర్సయ్య బద్ది మురళి డివిజన్ అధ్యక్షులు ఉయ్యాల శోభన్ నాయకులు పసుల కృష్ణ ప్రసాద్, వెంకటస్వామి భూపెల్లి నగేష్ గోరువంతులు నారాయణ సిరికొండ రాములు రాస మల్ల రాజనర్సయ్య సామల వేణుగోపాల్ బలిజ సంతోష్ కుమార్ బోలుమల్ల నరేష్ నవీన్ గంగ నర్సయ్య కోట శంకర్ భూ పెల్లి సంజీవ్ సురేష్ రాజేందర్ విజయేందర్ లతో పాటు కోరుట్ల మండలంలోని వివిధ గ్రామాల అంబేద్కర్ మాల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కరాటేలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన జగిత్యాల విద్యార్థులు...

- విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



కోరుట్ల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) కరాటే లో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన జగిత్యాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులను జగిత్యాల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ శాలువాతో సన్మానించి అభినందించారు స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఇటీవల గోదావరిఖనిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికైన పి శ్రీజ (న్యూ హై స్కూల్) యం రక్షిత (కస్తూర్బా పాఠశాల దరూర్ క్యాంప్) లు శనివారం జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్ లో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలువగా విద్యార్థినులను కొచ్ ను అభినందించి సత్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేయబోతున్నారని భవిష్యత్తులో తెలంగాణ నుండి ఒలింపిక్స్ లో పథకాల సాధన లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు విద్యార్థులు చదువు తో పాటు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు ఈకార్యక్రమంలో కోచ్ ఆరుముళ్ళ పవన్ నాయకులు యంఏ ఆరిఫ్ సురేందర్ శ్రీనివాస్ రావు క్రాంతి తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం...

- చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్
- వైస్ చైర్మన్ గడ్డమీది పవన్



కోరుట్ల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి): కోరుట్ల పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ అధ్యక్షతన శనివారం కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో 16 అంశాలను ఎజెండాలో పొందుపరచగా ఎజెండాలో పొందుపరిచిన అంశాలన్నింటికి కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ తో పాటు వైస్ చైర్మన్ గడ్డమీది పవన్ మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి డి ఈ ఈ సురేష్ మేనేజర్ సిహెచ్ శ్రీనివాస్ టి పి ఓ ఏ ప్రవీణ్ కుమార్ శివకుమార్ ఏఈ అరుణ్ కుమార్ కౌన్సిల్ సభ్యులు కోఆప్షన్ సభ్యులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ లో పథకాలు సాధించిన ఎల్ఎఫ్ఎస్ విద్యార్థులు...



కోరుట్ల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) అల్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ లో ఎల్ఎఫ్ఎస్ విద్యార్థులు బంగారు వెండి పథకాలు సాధించారు కాంటినెంటల్ షోటోకన్ కరాటే డు ఇండియా (సి ఎస్ కె ఐ) ఆధ్వర్యంలో అల్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ సీనియర్ సినీ హీరో రెబల్ స్టార్ కృష్ణం రాజు మెమోరియల్ కప్ - 2024 పోటీలు నవంబర్ 22, 23, 24వ తేదిల్లో 3 రోజుల పాటు కరీంనగర్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియం లో కటా కుమ్మితే క్యాటగిరిలో లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు కుందారపు బన్సిధర్ (6వ తరగతి) కటా విభాగంలో ఒక బంగారు పథకం ఇందూరి హర్షిత్ (4 వ తరగతి) కటా విభాగంలో ఒక వెండి పథకం సాధించారు ఈసందర్భంగా పాటశాల వ్యవస్థాపకులు తుమ్మనపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పిల్లలకు విద్యతో పాటు వారి మానసిక ఉల్లాసనికి ఆత్మ రక్షణకు కరాటే లాంటి కార్యక్రమాలు దొహదపడతాయని తెలిపారు అనంతరం పథకాలు సాధించిన విద్యార్థులను కోచ్ అల్లె రమేష్ ని వారు సన్మానించారు ఈకార్యక్రమంలో స్కూల్ కరెస్పాండెంట్ తుమ్మనపల్లి మనోజ్ కుమార్ ప్రిన్సిపాల్ సిరికొండ గంగాధర్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు సర్కార్ చేయూత...



కోరుట్ల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్ లో జగిత్యాల రూరల్ మండలానికి చెందిన 5 మంది గల్ఫ్ కార్మికులు గల్ఫ్ లో మరణించగా వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున 25 లక్షల రూపాయల విలువ గల ప్రొసీడింగ్ కాపీలను భాధిత కుటుంబ సభ్యులకు అందజేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ప్రత్యేక దృష్టి సారించిందని ఉపాధి నిమిత్తం గల్ఫ్ కి వెళ్లి ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 లక్షల పరిహారం చాలా గొప్ప కార్యక్రమం అన్నారు ఏడు గల్ఫ్ దేశాలలో మరణించిన గల్ఫ్ కార్మికులు ఆరు నెలల వ్యవధిలో దరఖాస్తు చేసుకోవడంతో 5 లక్షల పరిహారం అందుతుందన్నారు గత దశాబ్ద కాలం నుండి గల్ఫ్ సంఘాల ఎన్ఆర్ఐ సంఘాలు ఎన్ఆర్ఐ పాలసి కోసం అనేక మార్లు ప్రభుత్వానికి వినతి సమర్పించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గల్ఫ్ కార్మికుల భాధలను అర్థం చేసుకొని 5 లక్షలు అందజేయటం వల్ల వారి కుటుంబాలు ఆర్థికంగా భరోసా ఇచ్చారన్నారు గురుకుల పాఠశాలలో కళాశాలలో గల్ఫ్ కార్మికుల కుటుంబాల పిల్లలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారన్నారు ప్రజా భవన్ లో ఎన్ఆర్ఐ సెల్ ఏర్పాటు చేసి గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు గత ప్రభుత్వం 4 ఏండ్లలో 16 వేల కోట్లు రుణ మాఫీ చేస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏకకాలంలో 18 వేల కోట్లు రుణ విముక్తి చేయటం జరిగిందన్నరీ ఈరోజు నుండి ఈనెల 30 వరకు నిర్వహించే రైతు పండుగలో రైతులందరూ పాల్గొనాలని కోరారు ఈకార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్ మాజీ ఏఎంసీ చైర్మన్ దామోదర్ రావు మాజీ జెడ్పిటిసి ఎల్లారెడ్డి నాయకులు బాల ముకుందం గడ్డం నారాయణరెడ్డి చెరుకు జాన్ చిర్ర నరేష్ రాజేశ్వర్ రెడ్డి ప్రకాష్ రవీందర్రావు గుంటి రవి శ్రీనివాసరావు శాంతపు రావు జైరాం సురేష్ వెంకటేష్ రాజు మోహన్ రెడ్డి సునీల్ తదితరులు పాల్గొన్నారు

# స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి...

- జస్టిస్ బి చంద్రకుమార్



కోరుట్ల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) దేశానికి అన్నం పెడుతున్న రైతులను ఆదుకోవడానికి స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను ప్రభుత్వాలు అమలు చేసి పంటలకు గిట్టుబాటు ధరలు చెల్లించాలని తెలంగాణ రైతు సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు విశ్రాంత జస్టిస్ బి చంద్రకుమార్ డిమాండ్ చేశారు వచ్చే నెల 1వ తేదీన హైదరాబాద్ లో నిర్వహించనున్న రైతు సంక్షేమ సమితి 5వ వార్షికోత్సవ సభ సందర్భంగా కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలోని రైతు సమన్వయ వేదిక ప్రాంగణంలో గోడ ప్రతులను ఆ సమితి నాయకులతో కలిసి ఆవిష్కరించారు అనంతరం రైతులతో సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో సమితి నాయకులు వనపర్తి క్రాంతి కుమార్ (న్యాయవాది) చిలివేరి రవి కుమార్ (న్యాయవాది) శ్రీగద్దె సూర్య కిరణ్ (న్యాయవాది) రైతు లు తదితరులు పాల్గొన్నారు

# వెంకటేశ్వర దేవాలయ నూతన కమిటీ నియామక ఉత్తర్వులు అందజేత...



కోరుట్ల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి సంబంధించిన దేవాలయ శాఖ చారి చేసిన నూతన కమిటీ చైర్మన్ డైరెక్టర్ ల నియామక ఉత్తర్వులను స్థానిక జువ్వడి భవన్లో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింహారావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారావు లు నూతన పాలకవర్గానికి అందజేశారు ఇట్టి ఉత్తర్వుల్లో నూతన కమిటీ చైర్మన్గా కటకం రాజేష్ నేత డైరెక్టర్లుగా పిట్టల రమేష్ ద్యాగ రాజారెడ్డి పోతుగంటి రాజేశం గౌడ్ భార్గవ్ గంగలక్ష్మి నర్సయ్య నూతిపెల్లి మధు గంద్ర వెంకట గోపాలరావు లను నియమించారు అనంతరం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జువ్వాడి నర్సింగరావు నూతన పాలకవర్గం శాలువాతో సన్మానించారు నూతన కమిటీ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ గౌడ్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కటుకం రాజేష్ నేత కాంగ్రెస్ నాయకులు విట్టల రవీందర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు చిట్టిబాబు ద్యాగ గంగాధర్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగందుల రమేష్ మాజీ మండల పరిషత్ అధ్యక్షులు నేరెళ్ల దేవేందర్ కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్ యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ నశీర్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం 39వ వ్యవస్థాపక దినోత్సవం...







కుత్బుల్లాపూర్, డిసెంబర్ 2,(వుదయం ప్రతినిధి ),పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 39వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బాచుపల్లి సాయినగర్ లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం బాచుపల్లి ప్రాంగణం భవన సముదాయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధులుగా జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ,ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్స్,ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు ఐఏఎస్, అడిషనల్ కలెక్టర్(లోకల్ బాడీస్) రాధిక గుప్తా ఐఏఎస్, రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాల కృష్ణారెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి, శిలా ఫలకం ఆవిష్కరించిన అనంతరం విద్యార్థుల సాంప్రదాయ వేష ధారణ, వివిధ చిత్ర కళలను వీక్షించి వారికి అభినందనలు తెలిపారు. అనంతరం ముఖ్య అతిధులు మాట్లాడుతూ.. ఈరోజు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 39వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా యూనివర్శిటీ సభ్యులకు, సిబ్బంది, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు యూనివర్శిటీ నూతన క్యాంపస్ బిల్డింగ్ కాంప్లెక్స్ ను ఐటీ మినిస్టర్ తో కలిసి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉ ఒదని, తెలుగు సాహిత్యం, లలిత కళలు, సాంస్కృతిక రంగాలలో ఎంతగానో కృషి చేసిన తెలుగు ప్రముఖులకు తెలుగు యూనివర్శిటీ ప్రతి సంవత్సరం విశిష్ట పురస్కారం అందజేసి గొప్పగా సత్కరించుకుంటుందని, అందులో భాగంగానే సాంస్కృతిక విభాగం నుండి ఈసారి శాంత బయో టెక్నిక్స్ వ్యవస్థాపకులు పద్మభూషణ్ డాక్టర్ కోదూరు ఈశ్వర వరప్రసాద్ రెడ్డికి మంత్రి చేతుల మీదుగా పురస్కారాన్ని అందించడం చాలా సంతోషంగా ఉందని, వారు సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రంగంలో చేసిన కృషికి వారికి పద్మభూషణ్ అవార్డు అందిందని, తెలుగు భాషా సంస్కృతులపై అపారమైన అభిమానం, భారతీయ సంస్కృతిపై విశేషమైన అవగాహన కలిగిన వ్యక్తి అని, వారి మార్గదర్శక ప్రయత్నాలకు శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ, గీతం, విజ్ఞాన్ వంటి పలు యూనివర్సిటీల నుండి గౌరవ డాక్టరేట్ అందుకున్నారని, వారి ప్రయాణం ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శప్రాయంగా నిలవాలని కోరుకుంటూ కోదూరు ఈశ్వర వరప్రసాద్ రెడ్డిని శాలువాతో సత్కరించి ,పుష్ప గుచ్ఛం అందించి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఇంత గొప్ప యూనివర్సిటీ మన కార్పొరేషన్ పరిధిలో ఉండటం మన అదృష్టమని తెలియజేస్తూ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారికి మరోసారి 39వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వెలుదండ నిత్యానంద రావు, రిజిస్ట్రార్ హనుమంతరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణంరాజు, అసిస్టెంట్ డైరెక్టర్ రింగు రామమూర్తి, మాజీ వైస్ చాన్సలర్లు, అధ్యాపక బృందం, ఎన్ఎంసీ కమిషనర్ సాబేర్ అలి, కార్పొరేటర్ చిట్ల దివాకర్, కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, ఆయా డివిజన్ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పోగుల ఉప్పలిఅకాల మరణం ముట్లపల్లిలో విషాదం



పెద్దపల్లి జిల్లా: డిసెంబర్, 2 (వుదయం) ప్రతినిధిబీ కాల్వ శ్రీరాంపూర్, మండలంలోని ముట్లపల్లి గ్రామంలో పోగుల ఉప్పలి అకాల మరణం గ్రామ ప్రజలను విషాదంలో ముంచింది. బాల్యం నుంచే దేవు జోగిగా జీవితం ప్రారంభించిన ఉప్పలి, జీవితాంతం ఒంటరితనంతో కాలం గడిపారు. ఆయన వృద్ధాప్య జీవితం పంచకట్టుతో, ఏకాంతంలో గడిచింది.ఉప్పలి మృతి వార్త గ్రామస్థులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఆయన జీవితం ప్రజల హృదయాల్లో ప్రత్యేక గుర్తింపును కలిగించిందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఆయన జీవితం ప్రజల కోసం ఉపాధి పాఠాలుగా నిలిచిందని గ్రామ ప్రజలు అభిప్రాయపడ్డారు.ఆయన ఆత్మ శాంతించాలంటూ గ్రామస్థులు ప్రార్థనలు నిర్వహించారు. ఉ ప్పలిసాధారణ జీవన శైలి గ్రామ ప్రజలకు శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన హన్మంత్ రెడ్డి...



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 2,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన బాధితులకు రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ.60,000/- సీఎం సహాయనిధి నుండి మంజూరు చేయించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి 126,132 డివిజన్లకు చెందిన దేవర నర్సింహా, కానరామ్ కు రూ 60,000/- ( ఆరవై వేల రూపాయలు ) మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన వారందరూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దులపల్లి పాక్స్ చైర్మన్ గరిష్యే రాజు, డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్, జేమ్స్ , కొంపల్లి మున్సిపాలిటీ పాక్స్ చైర్మన్ రాజు, మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, పండరి రావు, బైరి ప్రశాంత్ గౌడ్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ అర్ ఇంపల్స్ జూనియర్ కాలేజీలో విద్యార్థిని ఆత్మహత్య...



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 2,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్ లోని ఎన్ ఎస్ అర్ ఇంపల్స్ కాలేజీలో విద్యార్థిని ఆత్మ హత్య చేసుకున్నది. బాచుపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఎస్ ఐ వివరాల ప్రకారం ప్రజ్ఞ రెడ్డి ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థిని ఉదయం 9 గంటలకు కాలేజీ హాస్టల్ రూమ్ లో ఆత్మహత్య చేసుకున్నదని తెలిపారు. వివరాలు బయటకు రానీయకుండా కాలేజీ యాజమాన్యం గోప్యంగా ఉంచటంతో పలు విద్యార్థుల సంఘల నాయకులు ఆందోళనలు చేసారు. ఈ సందర్భంగా విద్యార్థుల సంఘాల నాయకులు మాట్లాడుతూ సరైన అనుమతులు లేకుండా కాలేజ్ నిర్వహించటం, యాజమాన్యం ఒత్తిడికె విద్యార్థిని ఆత్మ హత్య చేసుకున్నదని, విద్యార్థినికి న్యాయం చేయాలని, కాలేజ్ ను సిజ్ చేయాలని యాజమాన్యంను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శ



ధర్మపురి డిసెంబర్ 02(వుదయం విలేకరి):మండలలోని నర్సయ్య పల్లె గ్రామానికి చెందిన దావన పెల్లి కేదార్ తండ్రి దావన పెల్లి రాజన్న తీవ్ర అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందగా సోమవారం వారి కుటుంబ సభ్యులను బుగ్గరాం మండలం మాజీ జెడ్పిటిసి బాధినేని రాజేందర్ పరామ ర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట జైన మాజీ ఎంపీటీసీ సభ్యులు కుక్కల గంగా రెడ్డి,నాయకులు పాపన్న,రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మహా పడిపూజ మహోత్సవం...









కుత్బుల్లాపూర్, డిసెంబర్ 2,(వుదయం ప్రతినిధి ),శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి నామస్మరణతో, భజన సంకీర్తనతో మాన్యశ్రీ అరుణ్ గురు స్వామి దివ్య కరకమలములచే కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి గురుస్వామి (18వ మాలాధారణ) 18 కలశాల మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కూకట్పల్లి, వివేకానంద నగర్ కాలనీలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో కొలను శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సమేతంగా సతీమణి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ కొలను తేజశ్రీ, కుమారులు తరుణ్ రెడ్డి, రిత్విక్ రెడ్డితో కలిసి శ్రీ అయ్యప్ప స్వామికి 18 కలశాల మహా పడి పూజా అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహా పడి పూజా మహోత్సవానికి కూకట్పల్లి, నిజాంపేట్, కుత్బుల్లాపూర్, ప్రాంతాల నుంచి అయ్యప్ప మాలధార భక్తులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు, తీర్థప్రసాదాలు, అల్పాహారం, స్వీకరించారు. శ్రీ ధర్మశాస్తా అయ్యప్ప స్వామి దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుతూ మహా పడి పూజ నిర్వహించారు.

## అక్రమ పట్టాను రద్దుచేసి బహిరంగ విచారణ జరపాలి తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా



శంకరపట్నం డిసెంబర్02(వుదయం ప్రతినిధి): మండలంలోని తాడికల్ గ్రామ నివాసిని కొరివి అయోధ్య కొరివి సారంగపాణి,ఆనాటి అధికారాలు తాసిల్దార్, ఆర్ ఐ శ్రీనివాస్, వీఆర్వో రాజులు ఏకమైె నా భూమిని పట్టా చేసుకున్నారని కొరిమి విజయ ఆమెకు మద్దతుగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నాడు తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.మా తాత అబ్బయ్యకు నలుగురు కుమారులు రాజయ్య బుచ్చయ్య రామస్వామి మరణించారు.ఐదు సంవత్సరాల క్రితం నాకు వచ్చే తొమ్మిది గంటల భూమిని దొంగతనంగా అక్రమంగా నాకు సమాచారం లేకుండా కొరిమి అయోధ్య సారంగపాణి భర్త చేసుకున్నారని ఆమె ఆరోపణ చేశారు.తన తండ్రి బాలయ్య వెంకటస్వామికి పక్షవాతం లాగా తమ్ముడు విజయ చనిపోయినాడని ఆమె తెలిపారు. ఇప్పటికైనా నా భూమి పట్టాలు అప్పటి తహసిల్దార్ ఆర్ ఐ శ్రీనివాస్, వీఆర్వో రాజు అక్రమ పట్ట చేసిన వారిపై అయోధ్య రామస్వామిలపై బహిరంగ విచారణ జరిపి నాకు న్యాయం చేయగలరని ఆమె తెలిపారు. ఈ ధర్నాకు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు వేలిమిరెడ్డి రాజిరెడ్డి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు ఆదేపు నరసయ్య, మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు బూర్ల మొగిలి , ఎమ్మార్పీఎస్ నాయకులు కలకోట సమ్మయ్య తదితరులు మద్దతు పలికారు ధర్నానంతరం డిప్యూటీ తాసిల్దార్ మల్లేశంకు వినతిపత్రం సమర్పించారు

## డిసెంబర్ 3న దివ్యాంగుల వైద్య స్లాట్ బుకింగ్ ప్రారంభం

పెద్దపల్లి జిల్లా డిసెంబర్02(వుదయం ప్రతినిధి): దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం ఈ నెల 3న ఉదయం 11:35 గంటల నుంచి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్ తెలిపారు. కొత్తగా సదరం సర్టిఫికెట్ అవసరమైనవారు లేదా తాత్కాలిక సర్టిఫికెట్ ఉన్నవారు రీన్యూవల్ కోసం దరఖాస్తు చేయవచ్చు.సదరం క్యాంపులు:డిసెంబర్ 5: పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి (శారీరక/మానసిక అంగ వైకల్యం, బుద్ధి మాంద్యం ఉన్నవారు).డిసెంబర్ 19: పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి (దృష్టి లోపం, వినికిడి లోపం ఉన్నవారు).డిసెంబర్ 12: గోదావరిఖని జనరల్ ఆసుపత్రి (శారీరక/మానసిక అంగ వైకల్యం, బుద్ధి మాంద్యం ఉన్నవారు).డిసెంబర్ 27: గోదావరిఖని జనరల్ ఆసుపత్రి (దృష్టి లోపం, వినికిడి లోపం ఉన్నవారు).

మరింత సమాచారం:స్లాట్ బుకింగ్ తర్వాత మెడికల్ క్యాంపుకు హాజరయ్యే సమయంలో మీసేవ రసీదు, వికలాంగత్వ పరీక్షా పత్రాలు, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజు ఫోటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్ట్ తీసుకురావాలని సూచించారు. స్లాట్ బుక్ చేసిన వారికి క్యాంప్ వివరాలు ఎస్ఎంఎస్ ద్వారా పంపబడతాయని, ఆ మెసేజ్‌తో పాటు మొబైల్ ఫోన్ తీసుకురావడం తప్పనిసరని తెలిపారు.దరఖాస్తుదారులు నిర్దేశిత తేదీల్లో స్లాట్ బుక్ చేసి సదరం సర్టిఫికెట్ పొందాలని రవీందర్ సూచించారు.

## మండలంలో బీజేపీ నాయకుల బైక్ ర్యాలీ

కమలాపూర్ డిసెంబర్ 2 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు హుజరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం లో బైక్ ర్యాలీ నిర్వహణలో భాగంగా సోమవారం రోజు కమలాపూర్ మండలం శ్రీరాములపల్లి లో కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి జెండా ఊపి బైక్ ర్యాలీని ఆరంభించారు అనంతరం అంబాల గూడూర్ కమలాపూర్ ఉప్పల్ గ్రామాల్లో బైక్ ర్యాలీని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన ఇప్పటివరకు వారు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు హామీలు 66 మోసాలతో అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు కానీ ఇప్పటివరకు పూర్తిగా రెండు లక్షల రుణమాఫీ చేయలేదు అదేవిధంగా రైతు భరోసా ఇప్పటివరకు ఇచ్చిన దాఖలాలు లేవు. కౌలు రైతులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చలేదు విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వలేదు కళ్యాణ లక్ష్మి కింద కొత్తగా పెళ్లయిన అమ్మాయి కుటుంబానికి తులం బంగారం చదువుకున్న అమ్మాయిలకు ఉచితంగా స్కూటీ ఇస్తామని ఇలా చాలా హామీలు ఇచ్చి తుంగలో తొక్కారు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చినటువంటి ప్రతి ఒక్క హామీ నెరవేర్చే వరకు భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన పోరాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేలా చేస్తామని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు హనంకొండ జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు హనంకొండ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బండి కోటేశ్వర్ ఓబీసీ మోర్చా హనంకొండ జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల అరవింద్ తదితరులు పాల్గొన్నారు

## మున్నూరు కాపు సంఘం ఆద్వర్యంలో కూన గోవర్ధన్ కు సన్మానం..



మెట్ పల్లి డిసెంబర్ 02 (వుదయం విలేఖరి) మెట్ పల్లి మున్నూరు కాపు (రాంనగర్) సంఘం ఆద్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన కూన గోవర్ధన్ ను శాలువాతో సన్మానించారు సోమవారం పట్టణంలోని క్లబ్ లో నిర్వహించిన సంఘ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు లను పూలమాలలు శాలువాతో సన్మానించారు మున్నూరు కాపు అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని కూన గోవర్ధన్ తెలిపారు ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు సంఘం అధ్యక్షులు మాసుల ప్రవీణ్ బొడ్ల రాజేష్ బెజ్జంకి నవీన్ కృష్ణ బాబు ఒడ్యటి వేణు గోపాల్ సంగు సంజీవ్ దోమకొండ రమేష్ ఆగ సురేష్ చౌడరాపు సంజీవ్ అందె మారుతీ తదితరులు పాల్గొన్నా

# ఇల్లందు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విస్తృత పర్యటన

## 15.38 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్ల శంకుస్థాపన

భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 02 (వుదయం ప్రతినిధి)ఇల్లందు నియోజకవర్గ,టేకులపల్లిమండలం లో రాష్ట్ర రెవిన్యూ,హౌసింగ్,సమాచారం మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనుకయ్య,జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు ఐటీడీఏ పీవో రాహుల్ తో కలసి విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మొత్తం 15.38 కోట్ల అంచనా వ్యయం తో చేపట్టానున్న పలు బిటీ రోడ్ల పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు.మొదటగా సింగ్య తండా నుండి గొల్లగూడెం వెళ్ళు 2.2 కిలోమీటర్ల రహదారి, ఎర్రాయి గూడెం గ్రామం నుండి చింతలకట్ట గ్రామం వరకు రహదారి, దాసు తండా నుండి ఎర్రబోడు వరకు 3.8 కి.మీ రహదారి పనులకు, బొడ్డుగూడెం పంచాయతీ రోడ్డు నుండి బంగారం పల్లి వయా బర్లగూడెం వరకు నాలుగు కిలోమీటర్లరహదారి, పెద్ద చర్లపల్లి గ్రామం వరకు మరియు గంగారం నుండి ఉలవచిలక గ్రామం వరకు నిర్మించనున్న ఎస్ టి ఎస్ టి ఎఫ్ నిధులు 15.38 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి పోగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శంకుస్థాపన చేసిన రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. కాంట్రాక్టర్లు రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత పాటించాలన్నారు.

రానున్న పది రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమం చేపడతామన్నారు. అర్హులైన పేదవారి అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. దీనిలో భాగంగా మొదటి విడతగా స్థలం ఉండి ఇంటి నిర్మాణానికి ఆర్థిక స్తోమత లేని పేదవారికి ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తామన్నారు. టేకులపల్లి మండలం గంగారం గ్రామంలో వున్న ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహాన్నిమంత్రి ఆకస్మికంగా తనిఖీ. ఈ తనిఖీలో భాగంగా మంత్రి వసతి గృహంలో వంటశాలను



పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం కల్పిస్తున్నారా లేదా అని అడిగారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని హెడ్ మాస్టర్ ను ఆదేశించారు. వసతి గృహంలో పరిశుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులకు బెడ్లు ఉన్నాయా, వారికి చదువుకోవడానికి అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం వివిధ సమస్యల పరిష్కారానికై ప్రజలు తెచ్చిన దరఖాస్తులను మంత్రి స్వీకరించి దరఖాస్తుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా టేకులపల్లి తాసిల్దారు భవాని ని ఆదేశించారు.ఈ పర్యటనలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాలశ్రీనివాస్,కొత్తగూడెం ఆర్డీవో మధు, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి లెనినా, మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్,నళిని,జిల్లా అధికారులు మరియు మరియు ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ, అదనపు కలక్టర్

%మెదక్, ( 2024 డిసెంబర్ 02 వుదయం ప్రతినిధి : సోమవారం మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్లు గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటనకు వెళ్లి జిల్లా పాలన అధికారులు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ జిల్లా తిరుగు ప్రయాణమయ్యారు. ఇదే సమయంలో మెదక్ మక్త భూపతిపూర్ గ్రామానికి చెందిన రాజు చిన్న శంకరం పేట



మండల కేంద్రంలో సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహించుకుని బైక్ పై ప్రయాణం చేస్తుండగా బైకు అదుపుతప్పి రోడ్డుపై పడడం జరిగింది. అదే సమయంలో మెదక్ వైపు వస్తున్న జిల్లా పాలన అధికారులు ప్రమాద దృశ్యాన్ని చూసి వాహనాలను ఆపి హుటాహుటిన ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స నిమిత్తం వైద్యాధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పాలనాధికారులు చూపించిన మానవతా దృక్పథానికి ప్రజలు హర్షిస్తున్నారు.

# ప్రజా ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి.

## జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు.

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధిడిసెంబర్ 02. (వుదయం జిల్లా ప్రతినిధి)కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్.పి.డివి శ్రీనివాస్ రావు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ



లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనెల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి. డివి శ్రీనివాస్ రావు తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

# ద్విచక్ర వాహనాల చోరీ కేసులను చేదించిన పోలీసులకు అభినందనలు తెలియజేస్తున్న గద్వాల్ ప్రజలు.



(గద్వాల డిసెంబర్ వుదయం ప్రతినిధి)బైకుల దొంగతనం కేసును చేదించిన గద్వాల్ పోలీసులు, ఆరుగురు నిందితుల అరెస్టు 30 లక్షలు రూపాయలు విలువ చేసే 35 బైకులు స్వాదినం.లి గద్వాల్ పట్టణంలో గత కొంతకాలంగా గద్వాల్ ప్రజలను వేధిస్తున ద్విచక్ర వాహనాల చోరీల కేసును జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు గద్వాల్ పట్టణ సిఐ టి, శ్రీను,గద్వాల్ పట్టణ ఎస్ఐ కళ్యాణ్ రావు ఆధ్వర్యంలో గద్వాల్ పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ చందు మరియు ఇస్మాయిల్ ఈ దొంగతనాల కేసులో చోరీలు జరిగిన ప్రాంతాలకు చేరుకొని చాకచక్యంగా ఓర్పుతో చోరీ జరిగిన స్థలాలను గమనించి పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి వ్యక్తులను విచారించి వారు కూడా పట్టుకున్న సమాచారం మేరకు దొంగలను గుర్తించి దొంగతనానికి గురైన వాహనాలను గుర్తించి ఇక్కడి నుంచి దొంగలు వెళ్లిన సుదూర ప్రాంతాలకు వెళ్లి ప్రణాళిక బద్ధంగ దొంగలను పట్టుకోవడం మరియు దొంగతనాలు ఛేదించడంలో విరి యొక్క పాత్ర అభినందనీయం తమ బాగోగులు పక్కనపెట్టి దుండగులను పట్టుకోవడంలో తమ్మా ప్రాణాలకు సైతం తెగించి కేసులను ఛేదిస్తున్నారు గద్వాల పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్ మరియు కానిస్టేబుల్ చందు, ఇస్మాయిల్ రికవరీ చేసిన వాటిని బాధితులకు అప్పగించడం పట్ల గద్వాల్ ప్రజలు పోలీసు వారికి అభినందనలు తెలియజేస్తున్నారు.ప్రస్తుత కాలంలో ఆపద సమయంలో పక్కల ఉన్నవారు కూడా పట్టించుకోకుండా చూసిచూడనట్లు వెళ్లిపోతున్న ఈ తరుణంలో పోలీసులు మేమున్నామంటూ ప్రజలకు చేస్తున్నటువంటి సేవలకు ఎంతగానో రుణపడి ఉంటామని వారికి కృతజ్ఞతలను తెలియజేస్తున్నారు.లిజిల్లా ఎస్పీ టీ శ్రీనివాసరావు చేతుల మీదుగా గద్వాల్ టౌన్ ఎస్ఐ కళ్యాణ్ కుమార్ కానిస్టేబుల్ చందు, ఇస్మాయిల్ రివార్డ్స్ అందుకున్నారు

# సింహ గర్జన విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు

నిజామాబాద్ రూరల్, నవంబర్ 2(ఎ.ఎం.ఎస్): ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హైదరాబాద్ లో జరిగిన సింహ గర్జనను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నానని రాష్ట్ర కో కన్వీనర్ ఎడ్ల నాగరాజు అన్నారు. సోమవారం నిజామాబాద్ లో ఆయన మాట్లాడారు. ఉమ్మడి పది జిల్లాల నుంచి మాలలు లక్షలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# చెక్రేశ్వర శివాలయంలో పాడ్యమి ప్రత్యేక పూజలు

బోధన్, నవంబర్ 2(ఎ.ఎం.ఎస్): బోధన్ పట్టణంలోని శ్రీ చెక్రేశ్వర శివాలయంలో సోమవారం పాడ్యమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. పాడ్యమి ప్రత్యేకత గురించి ఆలయ ప్రధాన అర్చకులు గణేష్ శర్మ తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో శివ పంతులు, మహేష్ పంతులు ఉన్నారు.

# తెలుగుదేశం పార్టీలో చేరిన డిఎస్

## ప్రజా సమస్యల పరిష్కరమే ధ్యేయంగా పనిచేస్తాని వెల్లడి

బెల్లంపల్లి, డిసెంబర్02 (వుదయం ప్రతినిధి)తాండూర్ మండలం లోని ప్రజా సమస్యల పరిష్కరమే ధ్యేయంగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని దాసరి శ్రీనివాస్ అన్నారు. సోమవారంటిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మని రామ్ సింగ్ ఠాకూర్ ఆధ్వర్యంలో దాసరి సొంతగూడు టిడిపి లో చేరారు. అనంతరం మండల ఇన్చార్జిగా దాసరి శ్రీనివాస్(డిఎస్) ను నియమించి మని రాం సింగ్ సభ్యత్వం అందజేశారు. అనంతరం ఇన్చార్జి డీఎస్ మాట్లాడుతూ. గతంలో టిడిపిలో పార్టీలో పనిచేశానని మళ్ళీ ఇప్పుడు సొంత గూటికి చేతుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.



విలేఖరిగా ప్రజా సమస్యలపై పోరాడుతున్న నాపై కొందరు ఎన్నో కుట్రలు పన్ని అబసు పాలు చేయడానికి ప్రయత్నంనించారనికానీ చివరికి న్యాయమే గెలుస్తుందని అన్నారు. ఇన్ని రోజులు పేపర్ ద్వారా ప్రజా సమస్యలను వెలుగులికి తెచ్చానని ఇకనుండి ప్రత్యేక్షంగా ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తానని పేర్కొన్నారు.త్వరలోనే ప్రజల సౌకర్యార్థం మండలంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని ఏ సమస్య ఉన్న నేరుగా ప్రజలు సంప్రదించవచ్చన్నారు. టిడిపితోనే సామజిక న్యాయం జరుగుతుందని రాబోయే కాలంలో తెలంగాణరాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మనిరాం సింగ్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ హయాం నుండి నేటి వరకు అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయంటే కేవలం టిడిపి పార్టీ అని అన్నారు.జనతా వస్త్రాలు,డ్వాక్రా సంఘాలు, రెండు రూపాయలకే కిలో బియ్యం సబ్సిడీ గ్యాస్, విద్యార్థులకు సైకిళ్లు, ప్రజల వద్దకు పాలన, రాజకీయ చైతన్యం కొరకు బీసీలకు 33% రిజర్వేషన్లు, సింగరేణిలో 35 వేల నుండి 40 వేల వరకు పరుగు పందెం ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత టిడిపి దే అన్నారు.త్వరలోనే ప్రజల సౌకర్యార్థం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని నేరుగా ప్రజలు సంప్రదించ వచ్చున్నారు.మహిళలు యువకులు ప్రజలు కేవలం 100 రూపాయల సభ్యత్వం తీసుకుంటే రెండు సంవత్సరాల వరకు ఐదు లక్షల ప్రమాద బీమా,అనారోగ్యం తో చనిపోతే దహన సంస్కారాలకు పదివేల రూపాయలు అందజేస్తారు.ఎన్టీఆర్ బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి లో సబ్సిడీ కింద ట్రిట్మెంట్ అందిస్తు, కార్యకర్తల కుటుంబాలలో విద్యార్థుల చదువుకు ఆర్థిక సహాయంతో పాటు ఉపాధి పొందేందుకు పార్టీ ఎంపవర్మెంట్ విభాగం ద్వారా నైపుణ్య శిక్షణ ఇవ్వడంతో పాటు వారికి ఉద్యోగాలు ఇప్పించడం జరుగుతుందన్నారు. 70 సంవత్సరాల వరకు సభ్యత్వం తీసుకొని పార్టీ అందిస్తున్న సంక్షేమ ఫలాలను పొందాలని తెలిపారు. పార్టీ సభ్యత్వ నమోదు కొరకు టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మణి రామ్ సింగ్ శరవాణి నెంబర్లి9533397509, మండల ఇంచార్జ్ 7569931173 లో సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో రామగోని గంగాధర్,గొల్ల మల్లయ్య, గద్దెల నారాయణ,పులి సాయిరాజ్, కడాసి రాణి, సాగర్, సోహెల్ మహేందర్,సత్తన్న, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీని ఆకస్మిక తనిఖీ చేసిన.. ఎమ్మెల్యే మందుల సామెల్.

**విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ఎమ్మెల్యే**
**పాఠశాలలో అపరిశుభ్రతపై సీరియస్**
**అమ్మ ఆదర్శ పాఠశాల నిధులతో పాఠశాలలో జరిగే రిపేర్ పనుల జాప్యంపై సంతృప్తి**
**కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ను సస్పెండ్ చేయాలని ఉన్నతాధికారులకు ఫోను ద్వారా సమాచారం.**





తుంగతుర్తి/ శాలిగౌరారం, డిసెంబర్ 2, (వుదయం ప్రతినిధి): శాలిగౌరారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ సోమవారం రోజు ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన అనంతరంపాఠశాల అపరిశుభ్రతపై , అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా కేజీబీవీకి మంజూరైన 16 లక్షల రూపాయల పనులపై ఆరా తీశారు. నిధులు కేటాయించి 8 నెలలైనా పనులు పూర్తి చేయకపోవడంపై స్పెషల్ ఆఫీసర్(పాఠశాల ఎస్ ఓ) ఉమాదేవి పై సీరియస్ అయ్యారు. ఎస్ ఓ నిర్లక్ష్యంపై కేజీబీవీ రాష్ట్ర అధికారికి ఫోన్ చేసి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న శాలిగౌరారం కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ను సస్పెండ్ చేయాలని చెప్పడం జరిగింది.
లిలివిధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలులి
విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని పాఠశాల సిబ్బందికి తెలపడం జరిగింది. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సంబంధిత సిబ్బందికి తెలియజేశారు.

లిలికెసిఆర్ ప్రభుత్వంలో జరిగిన అవినీతికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బాధ్యుడు కాదా!లిలి
కెసిఆర్ ప్రభుత్వంలో జరిగిన అవినీతికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బాధ్యుడేనని, స్వేరో ముసుగులో అనేక అవినీతి అక్రమాలు చేశాడని, స్వేరో సభ్యులకె గురుకుల పాఠశాలలోని కాంట్రాక్టులు ఇచ్చాడని, బహుజన వాదాన్ని తలనరికింది ఆర్ఎస్ ప్రవీణ్ కుమారేనని అన్నారు. రాజకీయంగా ఎదగడం కోసం కెసిఆర్ కు అమ్ముడుపోయాడని, గురుకుల సెక్రటరీగా పనిచేసిన సమయంలో కోట్ల రూపాయలు పోగేసుకున్నాడని, కెసిఆర్ తొత్తుగా మారిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విద్యార్థుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు, డీ ఏ లు మంజూరు చేయాలి.

## ఎస్టియుటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మాడుగుల పర్వత్ రెడ్డి

కరీంనగర్,డిసెంబర్2(వుదయం ప్రతినిధి) ఉపాధ్యాయులకు సంబంధించి దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న బిల్లులను సత్వరం మంజూరు చేసి వారి ఖాతాలకు జమ చేయాలని ఎస్టిటీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మాడుగుల పర్వత రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
సోమవారం మంకమ్మతోటలోని టీఎన్జీవో భవన్లో జరిగిన ఎస్టీయూ జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.




ఈ సందర్భంగా మాట్లాడుతూ జిపిఎఫ్ , టిఎస్జిఎల్ఐ ,మెడికల్ రియంబర్స్మెంట్, సప్లిమెంటరీ బిల్లులు , మెడికల్ బిల్లులకు సంబంధించి లక్షలాది రూపాయలు ఈ కుబేర్ లో నిలిచిపోయాయని వాటిని సత్వరం మంజూరు చేయాలని కోరారు. ఉపాధ్యాయుల సొమ్ము ఉపాధ్యాయుల అవసరాలకు అందుబాటులో లేకుండా పోతుందని వాపోయారు. మిగిలిపోయిన నాలుగు డీ ఏ లను వెంటనే మంజూరు చేయాలని, మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా స్థానికత కోల్పోయిన ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన బిల్లులు ప్రతినెలా చెల్లించాలని. మధ్యాహ్న భోజన పథకం అమలుకు పాఠశాలల్లో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు.

ఉపాధ్యాయుల, ఉద్యోగుల మెరుగైన వైద్య చికిత్సకు ప్రణాళికలను రూపొందించి అమలుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి ఆర్ శ్రీనివాస్, కట్టా రవీంద్రాచారి, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి డాక్టర్ ఆట సదయ్య, రాష్ట్ర బాధ్యులు పిన్నింటి తిరుపతిరావు, శనిగెరపు రవి, తదితరులతోపాటు మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం...

**-బీఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా చెక్కును అందజేత...**
**-జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్**



కోరుట్ల డిసెంబర్ 02 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం గుల్ల పేట్ గ్రామానికి చెందిన భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్త మేడపట్ల లక్ష్మణ్ ప్రమాదవశాత్తు మృతి చెందగా ఆయనకి పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా ఉండటంతో పార్టీ ద్వారా మంజూరైన ప్రమాద బీమా చెక్కు 2లక్షలు వారి కుటుంబ సభ్యులకు అందజేసిన జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పార్టీకి కార్యకర్తలే కన్న బిడ్డలని వారికి ఏ కష్టం వచ్చినా ఎల్లవేళలా అండగా ఉంటామని ఈసందర్భంగా తెలియజేశారు ఈకార్యక్రమంలో రూరల్ మండల భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు ఆనంద రావు గుల్లపేట్ మాజీ సర్పంచ్ తిరుపతి మాజీ ఎంపిటిసి సురేందర్ రెడ్డి రూరల్ మండలం నాయకులు గంగారెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనందరావు నాయకులు చింత గంగాధర్ మ్యకల పవన్ తదితరులు పాల్గొన్నారు

# గురుకుల పాఠశాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**-ఫుడ్ పాయిజన్ కు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కుట్ర**
**-కెసిఆర్ వంచన చేరి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు ప్రయత్నం**
**-డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్**



నల్లగొండ డిసెంబర్ 02(వుదయం ప్రతినిధి): రాష్ట్రంలో గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజకీయ కుట్ర అని డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ విమర్శించారు. సోమవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గురుకుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టిసారించి అభివృద్ధి చేస్తుందని అన్నారు. దీనిని జీర్ణించుకోలేక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కెసిఆర్ వంచన చేరి గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కుట్ర చేస్తూ కాంగ్రెన్ ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి ప్రయత్నిస్తున్నాడని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం సంక్షేమ హాస్టల గురించి ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులకు 40% కాస్మోటిక్ చార్జీలను పెంచిందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో గురుకుల పాఠశాల కార్యదర్శిగా ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నామినేషన్ పద్ధతిలో గురుకుల హాస్టల్లో ఎంతోమందిని నియమించుకొని తన వ్యక్తిగత బలాన్ని పెంచుకున్నాడని అన్నారు. వాళ్లంతా ఇప్పుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాటలు వింటూ ఫుడ్ పాయిజన్ గా చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు. కెసిఆర్ కు ఊడిగం చేస్తూ గురుకుల హాస్టల్లలో ఫుడ్ పాయిజన్ కుట్రకు తెర లేపుతున్నాడని ధ్వజమెత్తారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజన సమాజ్ పార్టీలో చేరి అట్టర్ ప్లాప్ కావడంతో కెసిఆర్ వంచన చేరి రాజకీయ కుట్రలు చేస్తున్నాడని విమర్శించారు. గతంలో ఐపిఎస్ అధికారిగా, దళిత బిడ్డగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను అందరూ గౌరవించే వాళ్ళని, ఇప్పుడు ఆయన చేస్తున్న కుట్రలతో తనకున్న గౌరవాన్ని పోగొట్టుకున్నాడని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నాడని స్పష్టం చేశారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రాష్ట్రంలో రుణమాఫీ చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేస్తూ అన్ని వర్గాల విద్యార్థులకు ఒకే చోట విద్యను అందించేందుకు కృషి చేస్తుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తూ ముందుకు పోతుందన్నారు. గత ప్రభుత్వంలో బడులు, గుడులు, ఏది కట్టిన ఆ పార్టీ నాయకులు కాంట్రాక్టర్ల అవతారం ఎత్తి దండుకునేవారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజకీయ కుట్టలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కుట్రలన్నింటినీ పార్టీ శ్రేణులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. విలేకర్ల సమావేశంలో నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కత్తుల కోటి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జూలకంటి వెంకట్ రెడ్డి, రేగట్ట లింగస్వామి గౌడ్, చింతపల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ పరిరక్షణ వారోత్సవాలు



కోరుట్ల డిసెంబర్ 02 (వుదయం ప్రతినిధి) ప్రపంచ పర్యవరణ పరిక్షణ వారోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసెస్ కాంప్లెక్స్ లో సోమవారం జగిత్యాల్ జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అడిషనల్ కలెక్టర్లు బిఎస్ లత (రెవెన్యూ) గౌతంరెడ్డి (లోకల్ బాడీ) జగిత్యాల కోరుట్ల మెట్పల్లి ఆర్డీవోలు జిల్లా అధికారుల అధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ వారోత్సవం గురించిన ప్రతిజ్ఞ చేయడం జరిగింది మన పర్యావరణం పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన ప్రపంచం అవసరమని అర్థం చేసుకోవడం సకల జీవరాశుల శ్రేయస్సు కోసం అవసరమైన చర్యలను అనుసరిస్తానని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తామని పునర్వినియోగం రీసైక్లింగ్ ను ప్రోత్సహిస్తూ నీటిని జాగ్రత్తగా పొదుపుగా వినియోగిస్తూ ఎనర్జీ ఎఫిషియెన్సీ ఉత్పత్తులను వాడటం ద్వారా విద్యుత్ ని ఆదా చేస్తు నడక సైక్లింగ్ ప్రజా రవాణాకు ప్రాధాన్యత ఇస్తామని ఇల్లు తోటలలో హానికరమైన రసాయనాలను ఉపయోగించమని పరిశుభ్రత కార్యక్రమాలు చెట్లు నాటడం చర్యల ద్వారా పర్యావరణ ప్రచారాల్లో పాల్గొంటామని ప్రతిజ్ఞా చేయడం జరిగింది ఇదే విదంగా పాఠశాలలు కళాశాలల్లో ప్రభుత్వ కార్యలల్లో ప్రతిజ్ఞ చేయడం జరిగింది డాక్టర్ అర్చన యన్ సి డి ప్రోగ్రాం అధికారి గొల్లపల్లి రోడ్ లో ఉన్న క్రషర్ పాయింట్ లో పని చేసే వారికి గాలి కాలుష్యం గూర్చి అవగాహణ కల్పించి మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది

# జిల్లా అదనపు కలెక్టర్ బాధ్యతలు స్వీకరించిన ఎం. డేవిడ్.

**-కొమురం భీం ఆసిఫాబాద్. జిల్లా ప్రతినిధి డిసెంబర్ 2 (వుదయం జిల్లా ప్రతినిధి)**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ గా విధులు నిర్వహించారు. పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# నేడే ప్రజాపాలన విజయోత్సవాలు...

**-జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**



కోరుట్ల డిసెంబర్ 02 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవ సాంస్కృతిక కార్యక్రమాలు మంగళవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటన లో తెలిపారు జగిత్యాల పట్టణంలోని ఎస్వీఎల్ఆర్ గార్డెన్ లో ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం 6 గంటలకు సంగీత నాటక అకాడమీ చైర్ పర్సన్ అలేఖ్య పుంజల కళా బృందంచే జయ జయహే ప్రజాపాలన పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లాలోని ప్రజాప్రతినిధులను ఆహ్వానించడం జరిగిందన్నారు ప్రభుత్వ పథకాలు సాధించిన విజయాలను వివిధ కళారూపాల్లో ప్రదర్శిస్తారని వివరించారు అధిక సంఖ్యలో నగర ప్రజలు ఉద్యోగులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అట్టి ప్రకటన లో కోరారు

# విడిసి ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ కు సన్మానం...



కోరుట్ల డిసెంబర్ 02 (వుదయం ప్రతినిధి) తిమ్మాపూర్ గ్రామ విడిసి ఆధ్వర్యంలో టిపిసిసి డెలిట్ కల్వకుంట్ల సుజిత్ రావు మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన కూన గోవర్ధన్ రెడ్డిని శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తిమ్మాపూర్ గ్రామ విడిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# గురుకుల బాట కార్యక్రమంలో పాల్గొన్న

**-ఎమ్మెల్యే విజయుడు**



అలంపూర్ డిసెంబర్ (వుదయం ప్రతినిధి):
బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే విజయుడు,అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు ఆర్. కిషోర్,సింగిల్ విండో అధ్యక్షుడు గజేందర్ రెడ్డి సోమవారం అలంపూర్ చౌరస్తాలోని బీసీ గురుకుల బాలుర స్కూల్ ని సందర్శించి సమస్యలను తెలుసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో వెంకట రాములు , శ్రీను, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వికాస్ రావు జన్మదిన వేడుకలు...

**-కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేసుకుని జన్మదిన వేడుక నిర్వహించుకున్న బిజెపి నేతలు...**

కోరుట్ల డిసెంబర్ 02 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండల భారతీయ



జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కథలాపూర్ మండల కేంద్రంలో వేములవాడ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు జన్మదినం సందర్భంగా జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు ఈకార్యక్రమంలో కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు కంటె సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి గంద్ర విజయ్ రావు రాచమడుగు వెంకటేశ్వర రావు భారతీయ జనతా యువ మోర్చా జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుకు మల్యాల మారుతి బద్రి సత్యం కథలపూర్ మహేష్ జిల్లా సత్యం పాలెపు నరేష్ రాజిరెడ్డి ప్రమోద్ ప్రణీత్ శ్రీకాంత్ అనుదీప్ దీపక్ శ్రావణ్ మణికంఠ హర్షిత్ పెద్ద రాజేష్ మీన్ రెడ్డి చిన్నరాజేశ్ వెంకటేష్ గణేష్ జలందర్ రెడ్డి రమేష్ రెడ్డి

# ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు చెప్పిన బల్ల యాదేశ్



యాదాద్రి భువనగిరి/రాజాపేట డిసెంబర్ 2 వుదయం ప్రతినిధి : రైతు రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించి రైతుల కుటుంబాల్లో సంతోషం నెలకొల్పినందుకు యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బల్ల యాదేశ్ నేత సోమవారం ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి నివాస గృహంలో నేరుగా కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా శుభాకాంక్షలు చెప్పారు.

# విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం...

**-జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్**



కోరుట్ల డిసెంబర్ 02 (వుదయం ప్రతినిధి) భారత రాష్ట్ర సమితి పార్టీ గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంపు లో గల గురుకుల పాఠశాలను భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల ప్రజాప్రతినిధులతో కలిసి సందర్శించి అక్కడున్న విద్యార్థులు సిబ్బందితో మాట్లాడి సౌకర్యాలు సమస్యలు అడిగి తెలుసుకొని విద్యార్థులతో కలిసి పాఠశాల నుండి కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమానికి నడుచుకుంటూ వెళ్లి పాఠశాలలో ఉన్న సమస్యలను కలెక్టర్ కి తెలియజేసిన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ దీనికి జిల్లా కలెక్టర్ డిఈఓ తో మాట్లాడుతూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అత్యంత దయనీయం పరిస్థితిలో ఉన్నాయన్నారు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం అరకొర నిధులు ఏర్పాటు చేస్తుందని కనీసం నాణ్యమైన భోజనం పెట్టలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు అన్ని వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యావంతులై తెలంగాణ ఖ్యాతిని లోకానికి చాటి చెప్పాలనె ధ్రుఢ సంకల్పంతో కేసీఆర్ గురుకుల పాఠశాలలు ప్రారంభిస్తే వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్య రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు కాస్మోటిక్ చార్జీలు పెంచారంటూ రాష్ట్రంలో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు కానీ ఇక్కడ కనీసం సబ్బులు కూడా ఇవ్వలేదు అంటూ విద్యార్థులు తమ ఆవేదన వ్యక్తం చేశారు ఈకార్యక్రమంలో పట్టణ భారత రాష్ట్ర సమితి పార్టీ ఉపాధ్యక్షులు వోలెం మల్లేశం చింత గంగాధర్ వెంకటేశ్వర్లు గంగారెడ్డి చిట్ల రమణ ప్రణయ్ భగవాన్ మనోజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వేగవంతంగా పరిష్కరించాలి....

**-ప్రజావాణి ఫిర్యాదులు :33**
**-జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**

కోరుట్ల డిసెంబర్ 02 (వుదయం ప్రతినిధి) ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను అదనపు కలెక్టర్ బిఎస్ లత (రెవెన్యూ ) అదనపు కలెక్టర్ (ఏసిఎల్బి) గౌతమ్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ స్వీకరించారు ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తు దారుని సమస్య పై వచ్చే అర్జీలను ఆయా సంబందిత శాఖల అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకుని అర్జీదారునికి తెలియజేయాలని అన్నారు కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 33 ఫిర్యాదులు వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు



తీసుకోవాలని సూచించారు ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత రెవెన్యూ అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి జగిత్యాల కోరుట్ల మెట్ పల్లి ఆర్డీవో లు మధు సుధన్ ఎన్ శ్రీనివాస్ జివాకర్ కలెక్టరేట్ ఏఓ హన్మంతరావు డిఆర్డిఏ రఘు వరణ్ వివిధ సంబందిత జిల్లా అధికారులు కలెక్టరేట్ పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కేజీబీవీని ఆకస్మిక తనిఖీ చేసిన.. ఎమ్మెల్యే మందుల సామెల్.

**-ఏ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ఎమ్మెల్యే**
**-ఏ పాఠశాలలో అపరిశుభ్రతపై సీరియస్**
**-ఏ అమ్మ ఆదర్శ పాఠశాల నిధులతో పాఠశాలలో జరిగే రిపేర్ పనుల జాప్యంపై సంతృప్తి**
**-ఏ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ను సస్పెండ్ చేయాలని ఉన్నతాధికారులకు ఫోను ద్వారా సమాచారం.**

తుంగతుర్తి/ శాలిగౌరారం, డిసెంబర్ 2, (వుదయం ప్రతినిధి): శాలిగౌరారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ సోమవారం రోజు ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన అనంతరం పాఠశాల అపరిశుభ్రతపై , అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా కేజీబీవీకి మంజూరైన 16 లక్షల రూపాయల పనులపై ఆరా తీశారు. నిధులు కేటాయించి 8 నెలలైనా పనులు పూర్తి చేయకపోవడంపై స్పెషల్ ఆఫీసర్(పాఠశాల ఎస్ ఓ) ఉమాదేవి పై సీరియస్ అయ్యారు. ఎస్ ఓ నిర్లక్ష్యంపై కేజీబీవీ రాష్ట్ర అధికారికి ఫోన్ చేసి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న శాలిగౌరారం కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ను సస్పెండ్ చేయాలని చెప్పడం జరిగింది.
లిలివిధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలులిలి
విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని పాఠశాల సిబ్బందికి తెలపడం జరిగింది. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సంబంధిత సిబ్బందికి తెలియజేశారు.
లిలికెసిఆర్ ప్రభుత్వంలో జరిగిన అవినీతికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బాధ్యుడు కాదా!లిలి
కెసిఆర్ ప్రభుత్వంలో జరిగిన అవినీతికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బాధ్యుడేనని, స్వేరో ముసుగులో అనేక అవినీతి అక్రమాలు చేశాడని, స్వేరో సభ్యులకె గురుకుల పాఠశాలలోని కాంట్రాక్టులు ఇచ్చాడని, బహుజన వాదాన్ని తలనరికింది ఆర్ఎస్ ప్రవీణ్ కుమారేనని అన్నారు. రాజకీయంగా ఎదగడం కోసం కెసిఆర్ కు అమ్ముడుపోయాడని, గురుకుల సెక్రటరీగా పనిచేసిన సమయంలో కోట్ల రూపాయలు పోగేసుకున్నాడని, కెసిఆర్ తొత్తుగా మారిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విద్యార్థుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్లాక్ టవర్ సెంటర్లో శక్తిపోల్ నిర్మాణానికి శంకుస్థాపన

నల్లగొండ డిసెంబర్ 02(వుదయం ప్రతినిధి): మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్గొండ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో ఎస్ డి ఎఫ్ నిధులు రూ. 10 లక్షలతో ఏర్పాటు చేయనున్న శక్తి పోల్స్ కు మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్ ఐదు రోడ్ల కూడలిలో వెలుతురు సరిగ్గా లేకపోవడంతో పలువురు మంత్రి



కోమటిరెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని పేర్కొన్నారు. మంత్రి ఆదేశాల మేరకు శక్తి పోల్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని, త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేగట్ట లింగస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తృణ ధాన్యాలతో కూడిన ఆహారం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 02(వుదయం ప్రతినిధి): తృణ ధాన్యాలతో కూడిన ఆహారం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, మారుతున్న జీవనశైలిలో తృణ ధాన్యాల వినియోగం కీలకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో చెల్పూర్ మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన తృణ ధాన్యాల కౌంటర్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులు, అంగన్‌వాడి కేంద్రాల్లో తృణ ధాన్యాల వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఐడిఓసి కార్యాలయంలో అన్ని వేళల్లో కౌంటర్ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. మిల్లెట్స్ (తృణ ధాన్యాలు) ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని వాటి వినియోగాన్ని ప్రజల్లో పెంపొందించడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐడిఓసిలో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా మిల్లెట్స్ తో కూడిన ఆహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తృణ ధాన్యాల వినియోగం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరుచుకోవడం సులభమవుతుందని కలెక్టర్ వివరించారు.

# రాజపేటలో హరే రామ నామ జప యజ్ఞం......

**-ప్రసాద దాత దాచేపల్లి రాజు స్వరూప దంపతులు.........**



యాదాద్రి భువనగిరి/రాజాపేట, డిసెంబర్ 2 వుదయం ప్రతినిధి : రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శ్రీశ్రీశ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా సోమవారం రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో అదరాశి పల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో హరే రామ నామ సంకీర్తన జరిగింది. ప్రసాద దాతలు రాజాపేటకు చెందిన దాచేపల్లి శ్రీనివాసులు స్వరూప దంపతులు కుమార్తె వైభవి పుట్టినరోజు సందర్భంగా ప్రసాదం అందజేశారు. దాతలకు నిర్వాహకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు తదితరులున్నారు.

# ఇళ్లను పలకరించని జలం ప్రత్యామ్నాయంగా చర్యలు ఏవి.?



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 02(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలనికి సరఫరా జరిగే మిషన్ భగీరథ నిర్మాణ పనుల్లో వేసిన పైపులు సక్రమంగా వేశారా లేదా అని ప్రతిసారి మంచినీటి సమస్య ఏర్పడుతుందని గ్రామాల్లోని ప్రజలు ఆరోపిస్తున్నారు మహాదేవపూర్ మండల కేంద్రంలోని పలు వీధులలో గత రెండు రోజుల నుండి మిషన్ భగీరథ నుండి సరఫరా జరిగే నల్ల నీళ్లు ఇళ్లను పలకరించకపోవడంతో ఆ వాడల్లోని ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు, ప్రతిసారి పైపులు ధ్వంసమై నీటి సమస్య ఏర్పడుతుందని అధికారులు మరవత్తులు చేసే వరకు నాలుగు నుండి ఐదు రోజులు గడుస్తుందని మరమ్మత్తులు చేసే సమయంలో మంచినీరు సరఫరా కాక నానా ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత రెండు రోజులుగా మిషన్ భగీరథ నల్ల నీరు సరఫరా కాకపోవడంతో మరమ్మత్తుల పేరిట రోజులు గడుపుతున్నారని మరమ్మతులు జరిగే సమయంలో అధికారులు ప్రత్యామ్నాయంగా ట్యాంకర్లు పెట్టి అయినా నీరు అందించడం లేదని ఆరోపించారు రెండు రోజులుగా నల్ల నీరు రాకపోవడంతో నల్ల నీటిపై ఆధారపడ్డ పలు కుటుంబాల బాధ వర్ణాతీతం అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు నాణ్యమైన నిర్మాణ పనులు చేపట్టకపోవడం వల్లనే ఇలాంటి సమస్యలను పురాణావృతం అవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు నీటి సమస్య ఏర్పడకుండా శాశ్వత పరిష్కారం చేసే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.? ఈ విషయంపై సంబంధిత శాఖ ఏఈ ని వివరణ కోరడానికి ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు మహాదేవపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి కీ వివరణ కోరగా మిషన్ భగీరథ పైపులు ధ్వంసమై నీరు సరఫరా జరగడం లేదని రేపు మిషన్ భగీరథ నీరు సరఫరా కాకుంటే ప్రత్యామ్నాయంగా రేపు నీటి ట్యాంకర్లు పెట్టి నీటిని సరఫరా చేస్తామని సమాధానం ఇవ్వడం గమార్హం.?

# సంబరాల పేరుతో ప్రజలను ఆగం చేస్తుండ్లు

**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



జయశంకర్ భూపాలపల్లి (మంథని)డిసెంబర్ 02(వుదయం ప్రతినిధి): రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏడాది కాలంలో అన్ని చేశామంటూ మరోసారి సంబరాల పేరుతో ప్రజలను ఆగం చేస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రజా వంచన దినాల్లో బాగంగా సోమవారం రామగిరి మండలంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ సర్కార్ అన్ని రంగాల్లో విఫలం అయిందని, ఏ వర్గానికి మేలు చేయకుండా కేవలం గొప్పలు చెప్పుకోవడానికే పరిమితం అయిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలను మోసం చేసేలా 420 హామీలను తయారు చేసిన మంథని ఎమ్మెల్యే గతంలో ఐదు సార్లు మంథని ప్రజలను మోసం చేశారని, ఈసారి ఏకంగా రాష్ట్ర ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. రైతులకు రుణమాఫీ, రైతుభరోసా పేరుతో దగా చేసిన రేవంత్ సర్కార్ సంక్రాంతికి రైతు భరోసా ఇస్తామంటూ ముందస్తుగా రైతు సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికే రెండు సార్లు రైతు భరోసా ఇవ్వకుండా ఎగ్గొట్టిన ఘనత రేవంత్ సర్కార్‌కే దక్కుతుందన్నారు. ఈనెల 4న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెద్దపల్లి జిల్లాకు వస్తున్నారని, యువకుల పేరుతో నిర్వహించే సభకు హాజరు కానున్నారని, అయితే యువతకు, విద్యార్థులకు ఏం చేశారో సమాధానం చెప్పాలన్నారు. విద్యాభరోసా కింద ఐదు లక్షల రూపాయల కార్డులు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఐదు రూపాయాలు కూడా ఇవ్వలేదని అన్నారు. రాష్ట్రంలో ఏ వర్గాన్ని వదలిపెట్టలేదని, రైతులను, యువకులు, విద్యార్థులను, మహిళలను, ఆడబిడ్డలను అందరిని పథకాల పేరుతు దగా చేశారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తే వాటికి సంబంధించిన ఆర్డర్ కాపీలు ఇచ్చి మేమే ఉద్యోగాలు ఇచ్చామంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వ పాలనపై ప్రజల్లో నమ్మకం పోయిందని, ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును తెలుసుకున్న ప్రజలకు బీఆర్ఎస్ పార్టీనే మాకు అండగా నిలుస్తుందని విశ్వాసంతో తమ వద్దకు వస్తున్నారని ఆయన అన్నారు. లీడర్లను నిలదీస్తనే పథకాలు అందుతాయనే బావన ప్రజల్లో మొదలైందని, ఇప్పటి వరకు చరిత్రలో జరుగని రీతిలో నిర్మల్, లగచర్ల సంఘటనలు జరిగాయని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించే రోజులు దగ్గర పడ్డాయని, ఈ క్రమంలో కాంగ్రెస ప్రజావంచన దినాలను నిర్వహించడం జరుగుతోందని ఆయన ఈసందర్బంగా పేర్కొన్నారు.

# పోలిపాడ్డమీ సందర్భంగా స్వామివారికి పంచామృతలతో అభిషేకాలు...



కోరుట్ల డిసెంబర్ 02 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ బస్టాండ్ సమీపంలో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం పోలిపాడ్డమీ సందర్భంగా స్వామివారికి పంచామృతాలతో అభిషేకం రుద్రాభిషేకం అలాగే సహస్రనామ మన్యసూక్త సహిత అభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా అన్న పూజా కార్యక్రమాన్ని చేపట్టారు కార్యక్రమానంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు ఈ సందర్భంగా షిరిడి సాయి భజన మండలి వారిచే భజన కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమంలో ఆలయ ఈవో ఎం విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య అర్చకులు ఉద్దండి శ్రీకాంత్ శ్యాంసుందర్ శ్రీధర్ ఆలయ మాజీ అధ్యక్షులు గుంటుక జ్ఞానేశ్వర్ మాజీ ధర్మకర్తలు అన్నం హరీష్ గండ్లోజి రాజయ్య షిరిడి సాయి భజన మండలి సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# విధి నిర్వహణలో అంకిత భావంతో పని చెయ్యాలి

**ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలి**

**-జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు**



గద్వాల డిసెంబర్ 2 (వుదయం ప్రతినిధి): నూతనంగా ట్రైనింగ్ పూర్తి చేసుకొని సొంత జిల్లాలో విధులు నిర్వహించటానికి వచ్చిన పోలీస్ కానిస్టేబుల్స్ కు జిల్లా ఎస్పీ ల్ టి.శ్రీనివాస రావు దిశానిర్దేశం చేశారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేస్తూ ,ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు సేవలు అందించాలనీ జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ట్రైనింగ్ పూర్తి చేసుకొని కొత్తగా విధుల్లో చేరనున్న కానిస్టేబుళ్లకు దిశానిర్దేశం చేశారు. జోగుళాంబ గద్వాల్ జిల్లా నుండి 72 ( మహిళలు - 25 ) సివిల్, 33 ఏఆర్ ( మహిళలు - 5) కలిపి మొత్తం 105 ( మహిళలు - 30) మంది సెలెక్ట్ అయి 9 నెలల కఠినమైన పోలీస్ శిక్షణ పూర్తి చేసుకుని గద్వాల జిల్లాలో విధులు నిర్వహించడానికి రావడం జరిగినందున ఈ రోజు జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయం లోని గ్రీవెన్స్ హాల్ నందు వారితో సమావేశ అయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో పని చేయడం అనేది ప్రజలకు అత్యంత చేరువగా ఉంటూ సేవ చేసే గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. పోలీసుశాఖ మిగిలిన ఇతర ప్రభుత్వ ఉద్యోగాలతో పోలిస్తే ఎంతో భిన్నమైనదని, ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీసు ఉద్యోగ బాధ్యతల్లో చేరిన మరుక్షణం నుండే ఎన్నో సవాల్లను ఎదుర్కొంటాడని శాంతి భద్రతల పరిరక్షణ కోసం అనుక్షణం పాటుపడతాడని పేర్కొన్నారు. పోలీసు శాఖలో ఏ హెూదాలో ఉద్యోగంలో చేరినప్పటికీ ప్రతి ఒక్కరూ శాంతిభద్రతల పరిరక్షణలో సమాన ప్రాధాన్యత మరియు బాధ్యత కలిగి ఉంటారని అన్నారు. నూతన కానిస్టేబుళ్లకు ఉన్నతాధికారుల నుండి సంపూర్ణ సహాయ సహకారాలు అందుతాయని, వారి సూచనలకు ఆదేశాలకు అనుగుణంగా క్రమశిక్షణతో పని చేయాలని సూచించారు. నూతన కానిస్టేబుళ్లు అందరికీ 15 రోజుల పాటు రైటర్ , కోర్టు డ్యూటీ, భరోసా, సఖి, షి టీం, రిసెప్షన్, సిసిటిఎన్ఎస్, బీట్ సిస్టం, వెహికల్ చెకింగ్, కార్డన్ అండ్ సెర్చ్, డయల్ -100 కాల్స్ అటెండ్, ఔట్ డోర్ ట్రైనింగ్,బందోబస్తు మరియు జిల్లా పోలీస్ కార్యాలయం లోని వివిధ విభాగాలలో ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు రికార్డు వర్క్ నేర్చుకోవాలని, అలాగే అన్ని వర్టీకల్స్ పై అవగాహన కలిగి ఉండాలనీ అన్నారు.

15 రోజుల ట్రైనింగ్ అనంతరం వారి వారి శక్తి సామర్ధ్యాలకు, విభిన్న నైపుణ్యాలకు తగినట్టుగా వివిధ పోస్టులలో అవకాశాలు కల్పించబడ తాయని పేర్కొన్నారు. కాలానుగుణంగా నేరాల తీరు మారుతుందని ప్రస్తుతం సైబర్ క్రైమ్, డ్రగ్స్ నేరాలు పెరిగాయని, రోజురోజుకీ పెరుగుతున్న సైబర్ క్రైమ్ వంటి సాంకేతికపరమైన నేరాల నేపథ్యంలో అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం ఉన్న వారిని అటువంటి చదువులు చదివిన వారికి సైబర్ క్రైమ్, ఐటి సెల్ వంటి విభాగాల్లో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. నేర నియంత్రణలో శాంతిభద్రతల పరిరక్షణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అత్యున్నత స్థాయిల జిల్లలో పోలీసులు వినియోగిస్తున్నారని, అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరు తమ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. జిల్లా కు కొత్త బ్యాచ్ రావడం వాళ్ల పోలీస్ ఇంప్రోవింగ్ పెరిగిందని అధికారులకు తెలిసేల విధులు నిర్వహించాలని, 100% కమిట్మెంట్ తో భాద్యతగా విధులు నిర్వహించాలని అన్నారు. బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి మేమున్నామనే భరోసా కల్పించాలని, విధి నిర్వహణలో కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యమివ్వాలన్నారు. పోలీసు శాఖలో పూర్తి బాధ్యతలు నిర్వహించేందుకు ఎంపిక చేయబడిన ప్రతి ఒక్కరు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. పోలీస్ జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమైనదని, అధికారులు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. పోలీసులకు ప్రధాన బాధ్యత ప్రజల రక్షణ అని, వారి హక్కులకు, ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలని చెప్పారు. మీరు పోలీస్ కాక ముందు బాధితుడికి పోలీస్ ఏలాంటి న్యాయం కావాలని ఆశించారో ఇప్పుడు మీ నుండి బాధితులు ఆ విధంగా న్యాయం కావాలని ఆశిస్తారని వాటిని నెరవేర్చే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కె.గుణ శేఖర్, ఆర్.ఐ వెంకటేష్, ఎస్బి ఎస్సై శ్రీనివాస్, ఆర్ ఎస్సై చంద్ర కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న సుజిత్ రావు కూన గోవర్ధన్



మెట్ పల్లి డిసెంబర్ 02 (వుదయం విలేఖరి) ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి డెలివెట్ కల్వకుంట్ల సుజిత్ రావు మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ రెడ్డి అనంతరం టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ రెడ్డిని ఎర్దండి గ్రామ అయ్యప్ప స్వాములు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలికేట్ కల్వకుంట్ల సుజీత్ రావుతో పాటు మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అయ్యప్ప దీక్షా స్వాములు తదితరులు పాల్గొన్నారు

# టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం




అలంపూర్ డిసెంబర్ 2 (వుదయం ప్రతినిధి): టీ ఎస్ యు టీ ఎఫ్. సభ్యత్వ కార్యక్రమం అయిజ మండలంలో వివిధ పాఠశాలల్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటి రోజు 60 మంది ఉపాధ్యాయులను యుటిఎఫ్ సభ్యులుగా చేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తిప్పన్న మాట్లాడుతూ సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని, 317 బాధితులు అందరికీ న్యాయం జరిగేలా చేయాలని, నూతన పి ఆర్ సి ని ప్రకటించాలని, కేజీబీవీ లో పనిచేసే ఉపాధ్యాయులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అదేవిధంగా అలంపూర్లో డిసెంబర్ 8వ తారీఖున జరిగే జిల్లా మహాసభలను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా బాధ్యులు లక్ష్మన్న, సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, కార్యదర్శి సయ్యద్ పాల్గొన్నారు.

# బైకుల దొంగతనం కేసును చేదించిన గద్వాల్ పోలీసులు

**-ఆరుగురు నిందితుల అరెస్టు**

**-30 లక్షలు రూపాయలు విలువ చేసే 35 బైకులు స్వాధీనం**



గద్వాల డిసెంబర్ 2 (వుదయం ప్రతినిది): గద్వాల పట్టణంలో గత కొంతకాలంగా గద్వాల్ ప్రజలను వేధిస్తున ద్విచక్ర వాహనాల చోరీల కేసును జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు గద్వాల్ పట్టణ సిఐ టి, శ్రీను, గద్వాల పట్టణ ఎస్ఐ కళ్యాణ్ రావు ఆధ్వర్యంలో గద్వాల్ పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ చందు, ఇస్మాయిల్ ఈ దొంగతనాల కేసులో చోరీలు జరిగిన ప్రాంతాలకు చేరుకొని చాకచక్యం గా ఓర్పుతో చోరీ జరిగిన స్థలాలను గమనించి పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి వ్యక్తులను విచారించి వారు కూడా పట్టుకున్న సమాచారం మేరకు దొంగలను గుర్తించి దొంగతనానికి గురైన వాహనాలను గుర్తించి ఇక్కడి నుంచి దొంగలు వెళ్లిన సుదూర ప్రాంతాలకు వెళ్లి ప్రణాళికబద్దంగా దొంగలను పట్టుకోవడం, దొంగతనాలు ఛేదించడంలో వీరి యొక్క పాత్ర అభినందనీయం. తమ బాగోగులు పక్కనపెట్టి దుండగులను పట్టుకోవడంలో తమ ప్రాణాలకు సైతం తెగించి కేసులను ఛేదిస్తున్నారు. గద్వాల పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్, కానిస్టేబుల్ చందు, ఇస్మాయిల్ రికవరీ చేసిన వాటిని బాధితులకు అప్పగించడం పట్ల గద్వాల్ ప్రజలు పోలీసు వారికి అభినందనలు తెలియజేశారు. ప్రస్తుత కాలంలో ఆపద సమయంలో పక్కల ఉన్నవారు కూడా పట్టించుకోకుండా చూసిచూడనట్లు వెళ్లిపోతున్న ఈ తరుణంలో పోలీసులు మేమున్నామంటూ ప్రజలకు చేస్తున్నటువంటి సేవలకు ఎంతగానో రుణపడి ఉంటామని వారికి కృతజ్ఞతలను తెలియజేస్తున్నారు. జిల్లా ఎస్పీ టీ శ్రీనివాసరావు చేతుల మీదుగా గద్వాల్ టౌన్ ఎస్ఐ కళ్యాణ్ కుమార్, కానిస్టేబుల్ చందు, ఇస్మాయిల్ రివార్డ్స్ అందుకున్నారు.

## పుట్టినరోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి



యాదాద్రి భువనగిరి / ఆలేరు : డిసెంబర్ వుదయం ప్రతినిధి : పట్టణ కేంద్రంలోని కె బి ఆర్ ఫంక్షన్ హాల్లో ఆలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు భైరపాక నర్సింగ్ కుమార్తె మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలేరు నియోజకవర్గ సీనియర్ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నెమ్మని సుబ్రహ్మణ్యం, ఆత్మకూరు పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ గంధమల్ల జహంగీర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇల్లందుల మల్లేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జెన్నె సిద్ధులు, గంగరాజు సాగర్, అశోక్, భైరపాక పరశురాములు, యూత్ కాంగ్రెస్ నాయకులు క్యాసగళ్ల చందు, ఏకు సంతోష్ రెడ్డి, గంగరాజు కార్తిక్, మాదరబోయిన నరేష్, సింగనబోయిన ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# శాలిగౌరారం ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే:



తుంగతుర్తి/ శాలిగౌరారం: డిసెంబర్ 2 (వుదయం ప్రతినిధి): మధ్యతరహా ప్రాజెక్టుల్లో ఒకటైన శాలిగౌరారం ప్రాజెక్టు నుండి యాసంగి పంటల కొరకు నీటిని విడుదల చేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 1908 లో నిర్మించిన ఈ ప్రాజెక్టు ద్వారా ఐదు వేల ఎకరాల ఆయకట్టు పారుతుందని అన్నారు. నీటిని విడుదల చేయడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఈ ఎం సత్యనారాయణ, ఏఈ రాములు, విక్రమ్, తహసిల్దార్ యాదగిరితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు అన్నె బోయిన సుధాకర్ , చామల వెంకటరమణారెడ్డి, వేముల గోపీనాథ్ , గూని వెంకటయ్య , నిమ్మల కృష్ణమూర్తి గౌడ్ , బోడ విజయ్ , భూపతి అంజయ్య , బోడ అరుణ్ కుమార్ , బొడ్డు నగేష్ , చింత ధనుంజయ్ , బొల్లి కొండ గణేష్ , రాచకొండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియల చార్జీల పెంపునకు ఉత్తర్వులు...

కోరుట్ల డిసెంబర్ 02 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లు మరణిస్తే ప్రభుత్వం ఇస్తున్న అంత్యక్రియల ఖర్చులను 20 వేల రూపాయల నుంచి 30 వేల రూపాయలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీఓఎమ్మెస్ నెంబర్ 247 ద్వారా సోమవారం ఉత్తర్వులు జారీ చేసిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తెలిపారు మొదటి పే రివిజన్ కమిషన్ సిఫార్సుల మేరకు ఈ ఉత్తర్వులను గత ప్రభుత్వం పదేళ్లు అయినా జారీ చేయలేదని ప్రస్తుత ప్రభుత్వం అంత్యక్రియల ఖర్చులు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల తమ అసోసియేషన్ తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు హరి అశోక్ కుమార్ తెలిపారు

# ఓరుగంటి సత్యనారాయణ మరణం బాధాకరం..

**-తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్**



తుంగతుర్తి , డిసెంబర్ 2 (వుదయం ప్రతినిధి) తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన ఓరుగంటి సత్యనారాయణ మరణించారు. ఆ విషయం తెలుసుకున్న ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజు విప్లవ ఉద్యమంలో పని చేసి, ఎర్ర జెండా బాటలో నడిచి, అసువులు బాసిన ఓరుగంటి సత్యనారాయణ పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారులు, ప్రజలు, ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ పేద ప్రజలు వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి..

**-తహసిల్దార్ పి యాదగిరి**



తుంగతుర్తి/ శాలిగౌరారం, డిసెంబర్ 2 , (వుదయం ప్రతినిధి) : గ్రామీణ పేద ప్రజలు లయన్స్ క్లబ్ అందిస్తున్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని శాలిగౌరారం తహసీల్దార్ పి యాదగిరి అన్నారు. శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురిజాల అనంత రామశర్మ జ్ఞాపకార్థం వారి కుమారులు కోడలు రిటైర్డ్ లెక్చరర్ గురిజాల వెంకటేశ్వర్లు-రామాదేవి ల సహకారంతో సంకల్ప సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నల్గొండ వారు శాలిగౌరారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న తహసీల్దార్ పి యాదగిరి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. గ్రామీణ పేద ప్రజలు పట్టణ ప్రాంతాల హాస్పిటల్ కు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో లయన్స్ క్లబ్ వారు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. అన్ని రకాల స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టడంలో లయన్స్ క్లబ్ ముందుందన్నారు.

దాదాపు మూడు వందల మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజన్ ఛైర్మెన్ వెంకటేశ్వర రావు, ఎర్ర శంభులింగారెడ్డి, గంట అంజిరెడ్డి, చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, ఎంపీవో పద్మ, పంచాయితీ కార్యదర్శి విజయ్ కుమార్, సంకల్ప సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ జనరల్ మేనేజర్ దుబ్బాక రాము యాదవ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ, కోశాధికారి వడ్లకొండ బిక్షం, ప్రోగ్రాం ఛైర్మెన్ రామడుగు వెంకట్రామ శర్మ, లయన్స్ క్లబ్ సభ్యులు దునక వెంకన్న, దామెర్ల శ్రీనివాస్, నిమ్మల ఆంజనేయులు, మురారిశెట్టి కరుణాకర్, దాచవరం జగదీష్ బాబు, నిమ్మల వీరస్వామి, బట్ట చిన సైదులు, గండూరి విజయ లక్ష్మి, కర్నాటి శివ శంకర్, కప్పల శ్రీకాంత్, ప్రముఖ డాక్టర్లు కరీముల్లా, కిషన్, శ్రీలీనా మాధురి, తేజశ్రీ, వైద్య సిబ్బంది వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# శీతాకాల అసెంబ్లీ సమావేశాలలో ఏబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి - ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ



యాదాద్రి భువనగిరి / డిసెంబర్ వుదయం ప్రతినిధి : మాదిగ మాదిగ ఉపకులాలకు ఎస్సీ వర్గీకరణ చేయాలని గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ అలుపెరుగని పోరాటం చేస్తూ నిర్బంధాలు కుట్రలు అణచివేతకు అవమానాలకు ప్రాణ త్యాగాలకు కూడా వెనకాడ కుండా వర్గీకరణ సాధన కోసం మాదిగ మాదిగ ఉపకులాలు ముందుకు సాగాయి. అందులో భాగంగానే ఈ సంవత్సరం ఆగస్టు 1 న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మేము స్వాగతిస్తూనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రాష్ట్రాల కంటే ముందు తెలంగాణ రాష్ట్రంలోనే ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తానని అన్నారు కానీ కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బైక్ ర్యాలీ చేపట్టి వర్గీకరణ సాధించే దిశగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. సోమవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా లోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఎమ్మార్పీఎస్ యాదాద్రి జిల్లా ఇన్చార్జ్ కూరెళ్ళ రమేష్ మాదిగ జిల్లా అధ్యక్షులు భూషి మహేష్ మాదిగ ఆధ్వర్యంలో ప్రారంభించిన బైక్ ర్యాలీకి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ముఖ్యఅతిథిగా విచ్చేసి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వర్గీకరణ కు రేపు జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో చట్టబద్ధత కల్పించాలని అలాగే దళిత బంధు అంబేద్కర్ అభయహస్తం పేరు మీద 12 లక్షల రూపాయలు ఇచ్చి మాదిగలను ఆదుకోవాలని, డప్పు చెప్పు వృత్తిదారులకు 4000 పింఛను ప్రకటించాలని, అసైన్డ్ భూములను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు మాదిగ రాష్ట్ర యువసేన వర్కింగ్ ప్రెసిడెంట్ కాసగళ్ల రమేష్ మాదిగ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంఘీ స్వామి మాదిగ, బాలెంల పరశురాములు మాదిగ, అధికార ప్రతినిధి గుర్రం మహేందర్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంపల్లి వెంకట్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు వెల్మజాల యాదయ్య మాదిగ, పాలడుగు భాస్కర్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి వడ్డేపల్లి యాదగిరి భువనగిరి మండల అధ్యక్షులు ఇటికాల శ్రీను మాదిగ, ముడుగుల రామచందర్, చింతల శంకర్, పల్లెపాటి నరసింహ, చింతల బిక్షపతి, కందుల స్వామి, ఇటికాల ప్రవీణ్ కుమార్, బైరపాక సురేష్, మోత్కుపల్లి రవి, వడ్లకొండ శ్రీకాంత్, ఇటిక్యాల అంజయ్య, ముద్దేపాక రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలి

**- కలెక్టర్ హనుమంత రావు**



యాదాద్రి భువనగిరి / డిసెంబర్ వుదయం ప్రతినిధి : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా త్వరిత గతిన పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 64 దరఖాస్తులను స్వీకరించారు. అందులో రెవిన్యూ శాఖ 39, జిల్లా పంచాయతీ అధికారి 10, శిశు సంక్షేమ 5, విద్యాశాఖ 2, జిల్లా గ్రామీణ అభివృద్ధి 2 , ఇఇ ఇరిగేషన్,, వైద్య ఆరోగ్య మున్సిపాలిటీ, దేవాదాయ శాఖ, ఫుడ్ ఇన్స్పెక్టర్, పోలీస్ నుండి ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి శోభారాణి, కలెక్టరేట్ పరిపాలనాధికారి జగన్మోహన్ ప్రసాద్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నేడు ఉమ్మడి జిల్లాలో పర్యటించనున్న రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**-డిసెంబర్ 3న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు, ఖమ్మం జిల్లా కూసుమంచి మండలాల్లో పర్యటించనున్న మంత్రి**

**-కూసుమంచి మండలంలో పలు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, లబ్దిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులు పంపిణీ**

ఖమ్మం, డిసెంబర్ 02 (వుదయం ప్రతినిధి): బీ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి డిసెంబర్ 3న (మంగళవారం) ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 9.00 గంటలకు ఖమ్మం నుండి బయలుదేరి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం మాచినేని పేట తండాకు ఉదయం 10-00 చేరుకొని మధ్యాహ్నం 2-40 గంటల వరకు జూలూరుపాడు మండలంలో పర్యటించనున్నారు. మధ్యాహ్నం 3.00 గంటలకు కూసుమంచి మండలం జీల్లచెరువులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించి, మధ్యాహ్నం 3-30 గంటలకు మల్లేపల్లి, సాయంత్రం 4.00 గంటలకు గట్టు సింగారం, 4-30 గంటలకు నరసింహులగూడెం, 5.00 గంటలకు కూసుమంచి గ్రామంలో పర్యటించి సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండల లబ్దిదారులకు సి.ఎం.ఆర్ ఎఫ్. చెక్కులను అందజేసి సాయంత్రం 6.00 గంటలకు బయలుదేరి హైదరాబాద్ వెళ్లనున్నారు.

# హిర ఫౌండేషన్ ఆధ్వర్యంలో చింతకుంటలో కుల, మతాలకతీతంగా 250 మంది పేదలకు బ్లాంకేట్ల పంపిణీ



(ప్రతినిధి): పేదలకు సేవ చేయడం, అభాగ్యులను ఆదుకోవడమే లక్ష్యంగా హిర ఫౌండేషన్ కరీంనగర్ పనిచేస్తుందని ఆ సంస్థ మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి మహమ్మద్ ఖియాస్ మొహియుద్దీన్ తెలిపారు. సోమవారం కొత్తపల్లి హవేలీ మండలం చింతకుంట శాంతినగర్ గ్రామంలో ప్రాంతంలో హిర ఫౌండేషన్ వింటర్ ప్రాజెక్టు 2024 ద్వారా ముఫ్తి మహమ్మద్ ఖియాస్ మొహియుద్దీన్ ఆధ్వర్యంలో..హిందూ, ముస్లిం, క్రైస్తవ వర్గాలకు చెందిన దాదాపు 250 మందికి బ్లాన్కెట్లను చలికాలం దృష్ట్యా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఫ్తి మహమ్మద్ ఖియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ హిర ఫౌండేషన్ కరీంనగర్ ద్వారా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రంజాన్ మాసంలో పేదలకు నిత్యవసర సరుకులతో పాటు, బట్టలు అందించడం, బక్రీద్ మాసాన్ని పురస్కరించుకొని మాంసం పంపిణీ కార్యక్రమం, శీతాకాలంలో పేదలకు బ్లాంకెట్ల పంపిణీ, గ్రామాల్లో అవసరం ఉన్న చోట మస్జీదుల నిర్మాణం, మిలదున్నబి మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ఉచిత పుస్తకాల పంపిణీ, మహనీయ మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రపై ఆధ్యాత్మిక సదస్సులను ఏర్పాటు చేసి ముస్లిం సమాజాన్ని చెడు మార్గం గుండా వెళ్లకుండా సన్మార్గంలో తీసుకువచ్చే విధంగా ప్రత్యేక ఆధ్యాత్మిక సదస్సులను ఏర్పాటు వంటి సేవా కార్యక్రమాలను ప్రతి ఏటా చేస్తున్నామని చెప్పారు. కుల మతాలకు అతీతంగా భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటి చెప్పడమే హిరా ఫౌండేషన్ లక్ష్యమని చెప్పారు. హిర ఫౌండేషన్ కరీంనగర్ కు దాతలు విరివిగా విరాళాలు అందించి, హిర ఫౌండేషన్ చేస్తున్న ఈ బృహత్తర కార్యక్రమంలో పాలుపంచుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో చింతకుంట తాజా మాజీ ఎంపిటిసి బానోతు తిరుపతి నాయక్, కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బానోతు శ్రవణ్ నాయక్, హాఫీస్ రిజ్వాన్ ఫలాహి, డాక్టర్ అబ్దుల్ ఖుద్దూస్, అహ్మద్ జైది, హిర ఫౌండేషన్ ప్రతినిధులు మహమ్మద్ రఫీ, హాఫిజ్ అహ్మద్ హిష్జి, కలీం శరీఫ్, ముఖరం, తదితరులు పాల్గొన్నారు.

# హిర ఫౌండేషన్ ఆధ్వర్యంలో చింతకుంటలో కుల, మతాలకతీతంగా 250 మంది పేదలకు బ్లాంకేట్ల పంపిణీ



కరీంనగర్,డిసెంబర్02(వుదయం ప్రతినిధి): పేదలకు సేవ చేయడం, అభాగ్యులను ఆదుకోవడమే లక్ష్యంగా హిర ఫౌండేషన్ కరీంనగర్ పనిచేస్తుందని ఆ సంస్థ మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి మహమ్మద్ ఖియాస్ మొహియుద్దీన్ తెలిపారు. సోమవారం కొత్తపల్లి హవేలీ మండలం చింతకుంట శాంతినగర్ గ్రామంలో ప్రాంతంలో హిర ఫౌండేషన్ వింటర్ ప్రాజెక్టు 2024 ద్వారా ముఫ్తి మహమ్మద్ ఖియాస్ మొహియుద్దీన్ ఆధ్వర్యంలో..హిందూ, ముస్లిం, క్రైస్తవ వర్గాలకు చెందిన దాదాపు 250 మందికి బ్లాన్కెట్లను చలికాలం దృష్ట్యా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఫ్తి మహమ్మద్ ఖియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ హిర ఫౌండేషన్ కరీంనగర్ ద్వారా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రంజాన్ మాసంలో పేదలకు నిత్యవసర సరుకులతో పాటు, బట్టలు అందించడం, బక్రీద్ మాసాన్ని పురస్కరించుకొని మాంసం పంపిణీ కార్యక్రమం, శీతాకాలంలో పేదలకు బ్లాంకెట్ల పంపిణీ, గ్రామాల్లో అవసరం ఉన్న చోట మస్జీదుల నిర్మాణం, మిలదున్నబి మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ఉచిత పుస్తకాల పంపిణీ, మహనీయ మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రపై ఆధ్యాత్మిక సదస్సులను ఏర్పాటు చేసి ముస్లిం సమాజాన్ని చెడు మార్గం గుండా వెళ్లకుండా సన్మార్గంలో తీసుకువచ్చే విధంగా ప్రత్యేక ఆధ్యాత్మిక సదస్సులను ఏర్పాటు వంటి సేవా కార్యక్రమాలను ప్రతి ఏటా చేస్తున్నామని చెప్పారు. కుల మతాలకు అతీతంగా భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటి చెప్పడమే హిరా ఫౌండేషన్ లక్ష్యమని చెప్పారు. హిర ఫౌండేషన్ కరీంనగర్ కు దాతలు విరివిగా విరాళాలు అందించి, హిర ఫౌండేషన్ చేస్తున్న ఈ బృహత్తర కార్యక్రమంలో పాలుపంచుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో చింతకుంట తాజా మాజీ ఎంపిటిసి బానోతు తిరుపతి నాయక్, కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బానోతు శ్రవణ్ నాయక్, హాఫీస్ రిజ్వాన్ ఫలాహి, డాక్టర్ అబ్దుల్ ఖుద్దూస్, అహ్మద్ జైది, హిర ఫౌండేషన్ ప్రతినిధులు మహమ్మద్ రఫీ, హాఫిజ్ అహ్మద్ హిష్జి, కలీం శరీఫ్, ముఖరం, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తితో సామాజిక న్యాయాన్ని సాధిద్దాం

**-బర్రె జహంగీర్, మున్సిపల్ మాజీ చైర్మన్**



యాదాద్రి భువనగిరి / డిసెంబర్ వుదయం ప్రతినిధి : భారత రాజ్యాంగ స్ఫూర్తితో అణగారిన వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం సాదిద్దామని భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. ఆదివారం స్థానిక బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ పుస్తకాల ప్రదర్శన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతీయ రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత అణగారిన వర్గాల ప్రజలకు అన్ని రంగాలలో హక్కులు, అవకాశాలు దక్కుతున్నాయని ఇందుకోసం బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని అన్నారు. బానిస వ్యవస్థ నుండి విముక్తి చేసి విద్యా, ఉద్యోగ, రాజకీయ, రంగాలలో సమాన అవకాశాలు కల్పిస్తే పాలకుల నిర్లక్ష్యం వల్ల ఇప్పటికి కూడా అంతరాలు ఉన్నాయని ఇకనైనా సామాజిక న్యాయం దిశగా అడుగులు వేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొత్నక్ ప్రమోద్ కుమార్, కౌన్సిలర్ ఈరపాక నర్సింహ, ప్రజా పర్యవేక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాగరం శంకర్, పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ప్రతినిధి బానోతు భాస్కర్ నాయక్, గ్యాస్ చిన్న, నీలం నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# పరకాల పదో వార్డు 21 వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**-అస్తవ్యస్తంగా ఉన్న పరకాలను అందంగా తీర్చిదిద్దాలి.**



పరకాల డిసెంబర్ 2 (వుదయం ప్రతినిధి): పరకాల మున్సిపాలిటీ పరిధిలోనీ పదవ వార్డ్ కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్ ఆధ్వర్యంలో ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలలో భాగంగా 10 మరియు 21వ వార్డులో అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పర్యటించారు. పరకాలలోని వడ్డెర కాలనీ, మమతా నగర్, బస్ డిపో పక్క వీధి, బంధం చెరువు రోడ్డు, మాదారం కాలనీ, విజయపాల్ రెడ్డి కాలనీ, నటరాజ్ థియేటర్ కాలనీ, ఆదర్శ కాలనీ తదితర ప్రాంతాలను ఎమ్మెల్యే పర్యటించారు. అనంతరం ప్రజల నుండి వచ్చే వినతులను స్వీకరించి, ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టి పరిష్కరించాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ ప్రకారం పరకాల పట్టణ అభివృద్ధికి అవసరమైన నిధులను దశలవారీగా తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని అన్నారు. పట్టణంలో మొత్తం రోడ్లుడ్రైనేజీ, నీటి సరఫరా కి సంబంధించి సర్వే చేయించామని, ఆ రిపోర్టు ప్రకారం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా 15 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. పట్టణంలో అభివృద్ధి పనులకు సంబంధించి డిపిఆర్ ను తయారు చేయడం జరిగిందని జీరో కరెంటు బిల్లులకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలన్నారు.

కాలనీలో పలుచోట్ల ఖాళీ స్థలంలో ఉన్న చెత్తచెదారం స్థలాలను గుర్తించి ఆ స్థలం యజమానులకు నోటీసులు ఇచ్చి, తొలగించాలని అలాగే బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని పోలీసులకు సూచించారు. గత ప్రభుత్వ పాలకులు ప్రజల కోసం కాకుండా తన కాంట్రాక్టు ల కోసం అభివృద్ధి పనులు చేశారని, గత ప్రభుత్వ పాలకుల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా దిగజారిందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మొట్టమొదటిసారిగా అసెంబ్లీలో పెట్టి ప్రజలకు వివరించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని అన్నారు. రాష్ట్రంలో ఏడు లక్షల కోట్ల అప్పు ఉన్నదాన సంగతి ఏ సందర్భంలో కూడా తెలియజేయలేదు అన్నారు. పట్టణంలో పనిచేయని సిసి కెమెరాలను 15 రోజుల్లో రిపేర్ చేయించాలని, ఇండ్ల పై నుండి వెళ్ళే 11 కెవి లైను కు మార్చి తర్వాత షిఫ్ట్ కి ప్రతిపాదనలు పంపించాలన్నారు.

ఆదర్శనగర్ పేరుకి మాత్రమేనని అభివృద్ధి మాత్రం ఏమాత్రం జరగలేదని, పార్టీలకు అతీతంగా వార్డులకు సమానంగా నిధులను మంజూరు చేస్తానని అన్నారు. ఆదర్శనగర్ కాలనీ బోర్డు ఏర్పాటు చేయాలని వార్డులలో ఉన్న డ్రైనేజీ ల్లో ఫాగింగ్, బ్లీచింగ్, ఆయిల్ సాగించేయాలని మున్సిపల్ సిబ్బందికి తెలిపారు.

పట్టణంలో అన్ని వార్డులకు కలిపి పెద్ద కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడతామని, దీనికి సంబంధించి ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు.

అధికారులు ప్రజాప్రతినిధులు బాధ్యతగా పనిచేసి ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులను వెంటనే పరిష్కరించేలా దృష్టి సాధించాలన్నారు.

నాన్ లేఔట్ ప్లాట్ లలో ఇల్లు కట్టరాదని, లే అవుట్ లేకుండా ప్లాట్లు కొనరాదు, అమ్మ రాదు అని, ప్లాట్లు చేసిన వారికి నోటీసులు ఇవ్వాలని సైడ్ డ్రైన్లో ఉన్న ఎలక్ట్రికల్ పోల్స్ లను పక్కకు మార్చాలని తెలిపారు.

బంధం రోడ్డులోని పైపులైన్ కల్వర్టును క్లియర్ చేయాలని, మూసేసిన వారికి నోటీసులు అందజేసి వారిపై తగు చర్యలు చేపట్టాలన్నారు. బంధం రోడ్డులో జెసిబి పెట్టి ట్రాక్టర్లతో చెత్తను తీసివేయాలన్నారు.

పివిఆర్ నుండి బంధం రోడ్డు వరకు బిటి రోడ్డు పనులకు డిపిఆర్ తయారు చేయాలని, దామరచెరువు మత్తడి కల్వర్టుకి రీ డిజైన్ చేయాలన్నారు.

హనుమాన్ విగ్రహం వద్ద విద్యుత్ ఏర్పాటుకు ప్రతిపాదనను పంపాలని, వాకర్స్ కి అనుగుణంగా పాత్ వే ఏర్పాటుకు ప్రపోజల్ పంపించాలన్నారు.

పట్టణంలోని అన్ని వార్డులలో వర్షపు నీరు నిలవకుండా, బురదమయం కాకుండా పనులు చేపట్టాలని, హొటల్స్ మరియు ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరి విషయంలో దరఖాస్తులు స్వీకరించి గ్రామసభలు ఏర్పాటుచేసి గ్రామాలలో ఉన్న వారికి ప్రియారిటి ప్రకారం ఇండ్లు మంజూరు చేస్తామన్నారు.

రాజకీయాలకు అతీతంగా సీఎంఆర్ఎఫ్ కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అస్తవ్యస్తంగా ఉన్న పరకాల పట్టణాన్ని సుందరీ కరణం చేసి అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు అధికారులు ప్రజాప్రతినిధుల సహకారంతో పాటు ప్రజలు కూడా సామాజిక బాధ్యతతో సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు పురపాలక సంఘం ఛైర్మన్ వార్డు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు మరియు అధికారులు కాలని వాసులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనతో ప్రతి ఒకరికి సంక్షేమం - ప్రజా పాలన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించిన మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్



యాదాద్రి భువనగిరి / డిసెంబర్ వుదయం ప్రతినిధి : ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అన్నారు. భువనగిరి మున్సిపల్ పట్టణంలోని 23వ వార్డు ఇందిరా నగర్ లో ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విజయోత్సవ కార్యక్రమంలో బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ా% గత సంవత్సరం క్రితం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజల అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వమే మన దగ్గరికి వచ్చేలా ప్రజాపాలన తీసుకోరావడం జరిగిందని అన్నారు. ప్రజాపాలన ద్వారా ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందజేయడంలో నిర్లక్ష్యం, నిర్లిప్తత ఉండకుండా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే ముఖ్య ఉద్దేశ్యం సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్న పథకాలను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి అందరికీ అందిస్తున్నారని అన్నారు. మన ఇంట్లో ఓ కుటుంబ సభ్యుడిగా నేనున్నానంటూ ఏ కష్టం వచ్చినా అందుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి గత సంవత్సరం నుండి ప్రభుత్వ వచ్చి వారం రోజులు గడవక ముందే ప్రజల్లోకి ప్రజాపాలనను తీసుకురావడం జరిగిందని ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించారు, దానితో ప్రజలకు ఎంతో మేలు జరగడమే కాకుండా ప్రభుత్వమే మీ వద్దకు వచ్చేలా తీసుకు వచ్చిందని తెలిపారు. ఆరు గ్యారెంటీల పథకాలపై ప్రజలకు సవినయంగా వివరించడమే కాకుండా, ఆ పథకాలు అందడంలో ఎలాంటి సందేహాలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ వలాలు పోందాలని అన్నారు . ఈసందర్భంగా కాలనీ ప్రజలతో కలిసి కాలనీ లో ఉన్న పిచ్చి మొక్కలు పీకి పరిశుభ్రతను చాటారు. ఈకార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పడిగల రేణుక ప్రదీప్ గోపే బాబు మున్సిపల్ సిబ్బంది పొట్ట శ్రీనివాస్, వసంత, బర్రె శ్రీధర్, మంజు, రాధా, తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి - టీజెయు జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా



యాదాద్రి భువనగిరి / డిసెంబర్ వుదయం ప్రతినిధి : జిల్లా కేంద్రంలోని రహదారి బంగ్లాలో మీడియా సమావేశంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు యం. డి.షానూర్ బాబా హాజరై మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు అందించాలని, జర్నలిస్టులకు నివాసయోగ్యకరమైన ఇండ్ల స్థలాలు అందించి ఇందిరమ్మ గృహ పథకం కింద ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, వృత్తిపరంగా అనారోగ్యానికి గురైనప్పుడు కార్పొరేట్ హాస్పిటల్లో ఉచిత వైద్యం అందించి ఆదుకోవాలని, జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని, జర్నలిస్టు పిల్లలకు కార్పొరేట్ స్థాయి పాఠశాలలో ఉచిత విద్యను అందించాలని, జర్నలిస్టులకు గౌరవ వేతనాన్ని 15 వేలు అందించాలని కోరారు. తక్షణమే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఫసి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు రషీద్, సభ్యులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఎఅరుణాచల్ ప్రదేశ్ మంత్రి బాలో రాజా చేతుల మీదుగా.. జియోస్మార్ట్ ఇండియా 2024 ప్రారంభం

హైదరాబాద్, డిసెంబర్ 2, 2024: భారతదేశంలో ప్రీమియర్ జియోస్పేషియల్ టెక్నాలజీ కాన్ఫరెన్స్ 'జియోస్మార్ట్ ఇండియా 2024' హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్ఐసీసీ)లో ముఖ్య అతిథిగా విచ్చేసిన అరుణాచల్ ప్రదేశ్ ప్రభుత్వ పట్టణ వ్యవహారాలు, భూ నిర్వహణ, సివిల్ ఏవియేషన్ మంత్రి బాలో రాజా సోమవారం ప్రారంభించారు. ఈ కాన్ఫరెన్స్ నాలుగు రోజులు జరగనుంది. జియోస్పేషియల్ నాలెడ్జ్ ద్వారా డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను సమర్థంగా రూపుదిద్దడం అనే లక్ష్యంతో ఈ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ వ్యవహారాలు, భూ నిర్వహణ, సివిల్ ఏవియేషన్ మంత్రిగా.. మా లక్ష్యం అరుణాచల్ ప్రదేశ్‌ను అభివృద్ధి వైపు నడిపించడమేనన్నారు. స్మార్ట్ మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పరిపాలనను ఆధునీకరిస్తున్నామని చెప్పారు. వైమానిక రవాణాను మెరుగుపరచడం ద్వారా ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేస్తున్నామని తెలిపారు. అరుణ్ దోర్ సంచార్ ప్రాజెక్ట్, జియోస్పేషియల్ సాంకేతికత ద్వారా డిజిటల్ అంతరాన్ని తగ్గిస్తున్నామని చెప్పారు. సమాచారం ఆధారంగా నిర్ణయాలు తీసుకోవడాన్ని ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. పర్యావరణహిత, ప్రణాళికాబద్ధమైన పట్టణ ప్రాంతాలను సృష్టించడమే కర్తవ్యంగా భావిస్తున్నామని చెప్పారు. బాధ్యతాయుతమైన వనరుల నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వడం లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా జియోస్పేషియల్ వరల్డ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ స్పేస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డిజిటల్ ఎకోసిస్టంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. భూసర్వే ఉపగ్రహాలు, కమ్యూనికేషన్ ఉపగ్రహాలు కలిసి అంతరిక్ష, భూమి ఆధారిత సాంకేతికతలకు మిళితంగా పని చేస్తున్నాయని చెప్పారు. ప్రతీ రోజు అంతరిక్ష, జియోస్పేషియల్ టెక్నాలజీలను ప్రాక్టికల్ ఉపయోగాల్లో అనుసంధానిస్తున్నామని తెలిపారు. ప్రతి నాలుగో పారిశ్రామిక విప్లవం సాంకేతికతకు కేంద్రబిందువుగా ఉ ందన్నారు. మైక్రోసాఫ్ట్, అమెజాన్, యాపిల్, గూగుల్, ఎన్వీఐడీఐఏ వంటి గ్లోబల్ సంస్థలతో పాటు టాటా, రిలయన్స్, ఎల్%ఢ%టీ వంటి భారతీయ సంస్థలు దీనిని ప్రదర్శించాయన్నారు.

ఈ సందర్భంగా ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ అథరైజేషన్ సెంటర్ డాక్టర్ పవన్ గోయెంకా మాట్లాడుతూ అంతరిక్షం, భౌగోళిక సాంకేతికతల పరస్పర సంబంధాన్ని తెలిపారు. ఉపగ్రహాలు నావిగేషన్, విద్యుత్ ప్రణాళిక, విపత్తు నిర్వహణ, కమ్యూనికేషన్ కోసం కీలకమైన డేటాను అందిస్తాయన్నారు. ఈ డేటాను భౌగోళిక సాంకేతికతల ద్వారా విశ్లేషించి లాజిస్టిక్స్, రక్షణ, వ్యవసాయం వంటి రంగాల్లో ఆవిష్కరణలకు దారితీస్తాయన్నారు. అంతరిక్ష రంగంలో 250 కంటే ఎక్కువ స్టార్టప్‌లు ముందుండి ఆవిష్కరణ చేస్తున్నాయన్నారు. గత ఏడాది ప్రైవేటు పెట్టుబడులు %వి%125 మిలియన్‌ను మించినవన్నారు. ప్రైవేటీకరణ వైపు ఈ మార్పు, చంద్రయాన్ వంటి అంతరిక్ష లక్ష్యాలను చేరుకోవడంలో కీలకమన్నారు. ఈ సందర్భంగా యూకేలోని ఆర్డినెన్స్ సర్వే చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నిక్ బోల్టన్ మాట్లాడుతూ భౌగోళిక సాంకేతికతల విలువ గొలుసును స్థానికీకరణ, డేటా సేకరణ, శుద్ధీకరణ, పంపిణీ, అన్వయించటం వంటి ప్రక్రియలు వివరించారు. ఈ సందర్భంగా ఇస్రి ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అజేంద్ర కుమార్ మాట్లాడుతూ భారత యూనియన్ బడ్జెట్‌లో భౌగోళిక సాంకేతికతలకు ప్రాధాన్యత పెరుగుతుందన్నారు. భారత జీడీపీకి 70 శాతం పైగా నగర ప్రాంతాలు తోడ్పడుతున్న నేపథ్యంలో, నగర సమాజాలను శక్తివంతం చేయడం స్థిరమైన అభివృద్ధికి కీలకమన్నారు. ఈ సందర్భంగా ట్రింబుల్ జియోస్పేషియల్ విభాగ వైస్ ప్రెసిడెంట్ బోరిస్ స్కోప్లాక్ మాట్లాడుతూ భారత్‌ను ఆవిష్కరణల కేంద్రంగా కొనియాడారు. పరిశ్రమల సవాళ్లను, ముఖ్యంగా సంక్లిష్టత, శ్రామిక లోటు, ఉత్పాదకత, స్థిరత్వం వంటి అంశాలను పరిష్కరించడంలో డిజిటల్ సాంకేతికతల పాత్రను వివరించారు.

# రేషన్ షాపును ప్రారంభించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మల్లికార్జున్





నిజాంసాగర్, డిసెంబర్ 02 (వుదయం ప్రతినిధి): నిజంసాగర్, మహమ్మద్ నగర్ మీరు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయా గ్రామాలలో రేషన్ దుకాణాలను ప్రారంభించారు. ఇందులో భాగంగా తుంకిపల్లి గ్రామంలో సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, రేషన్ దుకాణాన్ని ప్రారంభించారు. అదేవిధంగా నిజాంసాగర్ మండలంలోని జక్కాపూర్, వెల్గనూర్ గ్రామాలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ రేషన్ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ సరుకులను ప్రజలకు సమయపాలన పాటిస్తూ పంపిణీ చేయాలని వారు రేషన్ డీలర్ లను ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు లోక్యా నాయక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కమ్మరి కృష్ణ సీనియర్ నాయకులు కుమ్మరి రాములు రషీద్ పటేల్ అరవింద్ శ్రీనివాస్ గౌడ్ రేషన్ షాపు ఇన్చార్జి బాలకిషన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టెట్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



కరీంనగర్,డిసెంబర్02(వుదయం ప్రతినిధి) వివిఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న టెట్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ తరగతులను టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో అల్ఫోర్స్ విద్యా సంస్థ ఆధ్వర్యంలో ఐఐటి నీటిలో శిక్షణ ఇచ్చిన మాదిరిగానే టెట్ అభ్యర్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు ఈ మేరకు ఆయన క్యాంప్ ఆఫీస్ లో టెట్ శిక్షణకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పలు నియోజకవర్గాల పర్యటించిన పర్యటనలో భాగంగా నిరుద్యోగులకు అందుబాటులో ఉచితంగా ఆల్ ఫోర్స్ ఈ క్లాస్ యాప్ ను అందజేయగా అందులో ఇప్పటికే 50000 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకున్నట్లు ఆయన తెలిపారు అందులో 56 కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సంబంధించి స్టడీ మెటీరియల్ ఉంచినట్లు ఆయన వివరించారు అలాగే కరీంనగర్ చెందిన యువత కోసం టెట్ అభ్యర్థులకు ఉపయోగపడేలా వీఎన్నార్ క్లాసెస్ పేరుతో తరగతులు నిర్వహించనున్నట్లు చెప్పారు ఇందులో భాగంగా తరగతులు జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో తరగతులు ఉంటాయన్నారు ఎందుకోసం అభ్యర్థులు డిసెంబర్ 3,4 తేదీలలో ఆన్లైన్లో రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులను ఎంపిక చేసి తరగతులు నిర్వహిస్తామని ఆయన వివరించారు ఎందుకోసం హైదరాబాదు నుంచి సీనియర్ ఫ్యాకల్టీ తో తరగతులు నిర్వహిస్తామని చెప్పారు ఎందుకు సహకరించిన కిడ్స్ ట్యుటోరియల్ నిర్వాహకులు సత్యం టీచర్స్ అకాడమీ నిర్వాహకుడు చందు లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ తరగతులు ఉదయం 9 గంటల నుంచి ఐదు గంటల వరకు తరగతులు ఉంటాయని అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ట్రాన్స్ జెండర్ వైద్యసేవలకు ప్రత్యేక క్లినిక్



కోరుట్ల డిసెంబర్ 02 (వుదయం ప్రతినిధి) ట్రాన్స్ జెండర్ లకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి జిల్లాలో మైత్రి ట్రాన్స్ క్లినిక్ మాతా శిశు కేంద్రంలో జిల్లా అధికారులు సోమవారం ప్రారంభించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిని వర్చువల్ గా ప్రారంభించగా దీనిలో భాగంగా జగిత్యాల జిల్లాలోని మాత శిశు ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక క్లినిక్ ను జిల్లా అధికారులు ప్రారంభించారు ఈ క్లినిక్ ల్లో ఆరోగ్య / ఆరోగ్యేతర సేవలపై కౌన్సిలింగ్ లింగ ఆధారిత సేవలు సాధారణ ఆరోగ్య సేవలు లైంగికంగా సంక్రమించే వ్యాధులకు చికిత్స సామాజిక అర్హత సేవలు ఇతర క్లినిక్ / ల్యాబ్ సమాచారం సేవలను ట్రాన్స్ జెండర్లకు అందిస్తారు ట్రాన్స్ జెండర్ లకు ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు హెల్ప్ లైన్ నెంబర్ 155326 ను సంప్రదించాలని సూచించారు ఈకార్యక్రమంలో మాత శిశు ఆస్పత్రి సూపరెండెంట్ రాములు జిల్లా సంక్షేమ అధికారి బి నరేశ్ డిఎంహెచ్ఓ ప్రమోద్ కుమార్ సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్.సంక్షేమ శాఖ సూపరెండెంట్ చంద్రమోహన్ ఎఫ్ఆర్ఓ కొండయ్య వైద్యాధికారులు వైద్య సిబ్బంది ట్రాన్స్ జెండర్లు పాల్గొన్నారు

# భూమండ్ల ఐలయ్య పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి



యాదాద్రి భువనగిరి / మోటకొండూరు డిసెంబర్ వుదయం ప్రతినిధి : మండల కేంద్రంలోని జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు భూమండ్ల ఐలయ్య తల్లి ఇటీవల మరణించడంతో వారి చిత్ర పటానికి నివాళులర్పించి, ఐలయ్య ని పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మోటకొండూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాదాయ ప్రభుత్వ భూములను పరిరక్షించండి



చిట్యాల డిసెంబర్ 02 (వుదయం ప్రతినిధి): చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామానికి చెందిన ప్రభుత్వ మరియు దేవాదాయ భూములను అన్యాక్రాంతం కాకుండా వెంటనే సరిహద్దులు నిర్ణయించి వాటిని పరిరక్షించాలని చిట్యాల తాహశీల్దార్ కి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్, ఎమ్మార్పీఎస్ నకిరేకల్ నియోజకవర్గ నాయకుడు ఏర్పుల రాకేష్, బిఎస్పీ గ్రామ శాఖ అధ్యక్షులు మాచర్ల యాదగిరి, మాజీ వార్డ్ మెంబర్ ఏర్పుల దామోదర్ వినతి పత్రం అందజేశారు.

# యువ వికాస్ సభను విజయవంతం చేయాలి

## -రైతు సంక్షేమాన్ని విస్మరించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం
## -సన్నాలకు బోనస్ తో రైతుల హర్షాతిరేకం
## -ఏడాదిలోనే యువతకు 50 వేల ఉద్యోగాలు
## -పూర్తిస్థాయిలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ
## -ప్రభుత్వ విప్ అడ్లూరి.లక్ష్మణ్



ధర్మపురి డిసెంబర్ 2 (వుదయం విలేఖరి): పెద్దపల్లి జిల్లాలో ఈ నెల నాలుగున జరగనున్న కాంగ్రెస్ పార్టీ యువ వికాసభకు జిల్లా నలుమూలల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ప్రభుత్వ విప్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి,ప్రజలకు అందించిన సంక్షేమ ఫలాలను ఉద్దేశించి మాట్లాడతారని అన్నారు.దేశంలో మొదటిసారిగా ఏడాది కాలంలోనే 50 వేల ఉద్యోగాలను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా అర్హులైన రైతులకు 2లక్షల రుణమాఫీ చేశామని అన్నారు. రుణమాఫీ జరగని రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఇప్పటికే జిల్లావ్యాప్తంగా ఒక లక్ష 89 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేశామని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మిల్లర్ల కనుసన్నల్లోనే ప్రభుత్వ యంత్రాంగం పనిచేసిందని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు వరి ధాన్యం కొనుగోలు కోసం రోడ్లకే పరిస్థితి ఉండేదని ప్రజా ప్రభుత్వంలో సన్నాలకు 500 బోనస్ తో రైతులు హర్షాతిరేఖలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఆరు గ్యారంటీల అమలుతో రాష్ట్రం లోని ప్రతి కుటుంబానికి సంక్షేమం అందుతుందని అన్నారు. ప్రజా విజయోత్సవ లో భాగంగా ఈనెల 7న పట్టణంలోని స్థానిక నంది చౌరస్తా వద్ద సభ ఏర్పాటు చేసి ప్రభుత్వ ఫలాలను ప్రజలకు వివరిస్తామని అన్నారు. పట్టణం లోని నైట్ కాలేజీని గత ప్రభుత్వ నిర్వీర్యం చేసిందని ప్రజా ప్రభుత్వంలో సీఎంతో మాట్లాడి కాలేజీ పునః ప్రారంభించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. ఎల్లంపల్లి ముంపు గ్రామాల ప్రజలకు పరిహారం కింద 18 కోట్ల మంజూరు చేపించామని, గత ప్రభుత్వ హయాంలో అద్దె భవనాలలో కొనసాగిన గురుకులాలకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలను నియోజకవర్గానికి మంజూరు చేయించి,దాని నిర్మాణానికి 25 ఎకరాల స్థలాన్ని సేకరించడం జరిగిందని తెలిపారు. నియోజ కవర్గానికి సుమారు 20 కోట్ల తో ఎన్ఆర్ఈజీఎస్ గ్రాంట్ ద్వారా, సీఆర్ఆర్ గ్రాంట్ నుండి15కోట్లు, టీఎఫ్ఐడిసి నిధుల ద్వారా మున్సిపాలిటీ కి 15 కోట్లు మంజూరు చేయించా మని తెలిపారు. ఇథనాల్ ఫ్యాక్టరీ స్థలంలో 50 పడకలతో ఆసుపత్రి నిర్మాణానికి ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందన్నారు.

నియోజ కవర్గంలో నవోదయ కళాశాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ద్వారా కేంద్రానికి వినతి పత్రం అందజేశా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘనబట్ల. దినేష్, వేముల. రాజేష్,చిలుముల. లక్ష్మణ్, చీపురుశెట్టి. రాజేష్, కస్తూరి. శ్రీనివాస్, కట్ట. సుధాకర్, రాందేని మొగిలి, పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ సహకారంతో విద్యా వాలంటరీ కి గౌరవ వేతనం అందజేతా



యాదాద్రి భువనగిరి / మోటకొండూరు : డిసెంబర్ వుదయం ప్రతినిధి : మండల పరిధిలోని ముత్తిరెడ్డి గూడెం ప్రాథమిక పాఠశాలలో కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కంది అనిల్ కుమార్ రెడ్డి, శ్వేతా రెడ్డి, చైర్పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డిల సహకారంతో నాంచారి పేట గ్రామానికి చెందిన విద్యా వాలంటరీ గంధమల్ల మౌనికకు గౌరవ వేతనం అందజేశారు. ఈ సందర్భంగా కంది చంద్రకళా రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం మా ఫౌండేషన్ సేవలు నిరంతరం కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ పి.రజిత సుజా, జ్యోతి, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ప్రజావాణి ప్రారంభం



కరీంనగర్,డిసెంబర్02(వుదయం ప్రతినిధి) దివ్యాంగుల కోసం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం ప్రారంభించినట్లు ఇన్చార్జి జిల్లా సంక్షేమ అధికారి కే.సబితా కుమారి తెలిపారు. జిల్లా స్థాయి దివ్యాంగుల కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం ఒకటి నుండి రెండు గంటల వరకు దివ్యాంగులకు ప్రజావాణి నిర్వహిస్తామని అన్నారు. మొదటివారం 4 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. త్వరలోనే వీటిని పరిష్కరిస్తామని తెలిపారు. ఏవో సుధాకర్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ఆత్మహత్య నుండి కాపాడిన పోలీసులు



తుంగతుర్తి/ శాలిగౌరారం , డిసెంబర్ 2 (వుదయం ప్రతినిధి): ఆత్మహత్య చేసుకుంటానని ఇంట్లో నుండి వెళ్లిపోయిన వ్యక్తిని శాలిగౌరారం పోలీసులు కాపాడారు. శాలిగౌరారం ఎస్సై సైదులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని అంబారిపేట గ్రామానికి చెందిన శివకోటి ఉపేంద్రాచారి ఇదే గ్రామంలో కేబుల్ ఆపరేటర్ గా పనిచేస్తున్నారు. ఇంట్లో జరిగిన గొడవతో ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించి ఇంట్లో నుండి వెళ్లిపోయాడు. ఆ విషయాన్ని కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. ఉపేంద్రాచారి ఫోన్ ఆధారంగా అతని లొకేషన్ ను ట్రేస్ చేసి ఆత్మహత్య నుండి కానిస్టేబుల్ దేవేందర్ , జానయ్య , రవి నాయక్ , వెంకయ్యలు కాపాడారని ఎస్ఐ సైదులు విలేకరులకు తెలిపారు. అనంతరం అతన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# ప్రైవేటు, ప్రభుత్వ సమన్వయంతో విద్యార్థులకు కోచింగ్. కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి




కరీంనగర్,డిసెంబర్02(వుదయం ప్రతినిధి)ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల సమన్వయంతో విద్యార్థులకు పలు పోటీ పరీక్షలకు కోచింగ్ ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ పాఠశాలల యజమాను లతో ఒప్పందం కుదుర్చుకున్నారు.

కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల యాజమానులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు వివిధ రంగాల్లో రాణించేందుకు గాను ప్రైవేటు పాఠశాల యజమానులు చేయూతనివ్వాలని వారిని గతంలో కోరడం జరిగిందని తెలిపారు. ఇందుకు పలు ప్రైవేట్ సంస్థల యజమానులు ముందుకు వచ్చి ప్రభుత్వంతో పలు ఒప్పందాలు కుదుర్చుకోవడం అభినందనీయమని అన్నారు. ఇందులో భాగంగా పారమిత విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు టెడ్ ఎడ్ కోచింగ్ ఇప్పటికే ప్రారంభమైందని తెలిపారు. అల్ఫోర్స్, సెయింట్ జార్జ్, వివేకానంద, సాధన, నందిని వంటి విద్యాసంస్థలు ఐఐటి, ఒలంపియాడ్, బాస్కెట్ బాల్, మోరల్ ఎడ్యుకేషన్ టిఎస్ఆర్ జె సి వంటి వివిధ పోటీలకు ప్రభుత్వ విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇచ్చేందుకు ముందుకు వచ్చాయని తెలిపారు. ఎం.ఓ.యు ప్రకారం వారికి శిక్షణ ప్రారంభమవుతుందని తెలిపారు.

జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల సమన్వయంతో విద్యార్థులను వివిధ రంగాల్లో ముందుకు తీసుకెళతామని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఒక మంచి మార్గాన్ని చూపాలని సూచించారు. ఏ పాఠశాలలో చదివినా పిల్లలంతా ఒకటేనని, వారి మధ్య ఐక్యతను పెంపొందించాలని అన్నారు. ఈ సందర్భంగా గన్నేరువరం మండలంలోని జంగపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు టెడ్ ఎడ్ కోచింగ్ అందించేందుకు అనుమతి రావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రైవేటు పాఠశాలల చైర్మన్లు పాల్గొన్నారు.